Voice of Truth News

# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 21-03-2025 | ఎడిటర్: కాముళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 29 | పేజీలు: 4 | వెల: రూ.1/-

### ఏపీలో కొత్త ఆవిష్కరణలకు కృషి చేస్తాం

ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వంతో ఒప్పందాలపై మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. ఏపీలో ఆరోగ్యం, విద్యా, వ్యవసాయ రంగాల్లో కొత్త ఆవిష్కరణలకు కృషి చేస్తామన్నారు. భవిష్యత్తులో మరిన్ని మెరుగైన సేవలు అందించాలని ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ..



**-ఎన్‌కౌంటర్లలో 22 మంది మావోల హతం - నక్సలైట్ల దాడిలో ఓ జవాను మృతి - తుపాకులు, భారీగా పేలుడు పదార్థాల స్వాధీనం**

చర్ల మార్చి 20 (నిజం న్యూస్ ) ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి.. మావోయిస్టులకు మరోసారి భారీ ఎదురు దెబ్బ తగిలింది చతీష్గడ్ రాష్ట్రంలో వేర్వేరు చోట్ల గురువారం గంగులూ ర్ పరిధిలోనిఆంధ్ర అడవుల్లో మావోయిస్టులకు భద్రతా బలగాలకు జరిగిన ఎన్కౌంటర్లో బీజాపూర్ జిల్లాలో 24 మంది మావోయిస్టులు. కాంకేర్ జిల్లాలో నలుగురు మావోయిస్టులు మృతి చెందగా బీజాపూర్ డి ఆర్ జి జవాన్ ఓయం రాజు మృతి చెందాడు. బీజాపూర్ డి ఆర్ జి ఎస్ టి ఎఫ్. సుక్మా బస్టర్ ఫైటర్ సీవో బి ఆర్ ఎ. సిఆర్పిఎఫ్ సంయుక్త ఆపరేషన్ లో భాగంగా ఎన్కౌంటర్ జరిగింది

ఛత్తీస్‌గఢ్ బీజాపూర్-దంతెవాడ జిల్లాల సరిహద్దుల్లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్లు జరిగాయి. బీజాపూర్, కాంకెర్ జిల్లాలో జరిగిన రెండు ఎన్‌కౌంటర్లలో 22 మంది నక్సల్స్ హతమయ్యారు. మావోల దాడిలో ఓ జవాను మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. బీజాపూర్-దంతెవాడ జిల్లాల సరిహద్దు ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో భద్రతా బలగాలు అడవుల్లో గురువారం ఉదయం నుంచే కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో మావోలు ఎదురుపడి కాల్పులు జరిపారు. దాంతో వారిపై భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టులకు భారీ నష్టం వాటిల్లినట్లు అధికారులు వెల్లడించారు. ఘటనాస్థలి నుంచి 18 మంది మావోయిస్టుల మృతదేహాలతో పాటు తుపాకులు, భారీగా పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని, భద్రతా సిబ్బంది వచ్చిన తర్వాతే పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారులు చెప్పారు. అయితే, ఈ ఎదరుకాల్పుల్లో ఓ జవాను ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. ఇక ఇదే సమయంలో కాంకెర్ జిల్లాలోనూ మరో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఇక్కడ బీఎస్‌ఎఫ్, డీఆర్‌జీ బలగాలు సంయుక్తంగా జరిపిన కూంబింగ్ ఆపరేషన్‌లో నలుగురు మావోయిస్టులను మట్టుబెట్టాయి. ప్రస్తుతం రెండు జిల్లాల్లోనూ యాంటీ-నక్సల్స్ ఆపరేషన్ కొనసాగుతుండడంతో మరణాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సమాచారం. ఎన్కౌంటర్ జరిగిన ప్రదేశంలో ఏకే 47 ఎస్ ఎల్ ఆర్ ఐ ఎన్ ఎస్ ఏ ఎస్. రైఫిల్ 303. రైఫుల్ రాకెట్ లాంచర్ బి జి ఎల్ లాంచర్ ఆయుధాలతోపాటు పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు డి ఆర్ జి కోబ్రా 210 బెటాలియన్ ఎస్ టి ఎఫ్ సంయుక్త ఆపరేషన్ భద్రత దళాల సీనియర్ అధికారులు పాల్గొన్నట్లు తెలుస్తోంది బీజాపూర్ ఎస్పీ జితేందర్ కుమార్ యాదవ్ వెల్లడించారు. ఎన్కౌంటర్ తర్వాత సంఘటన స్థలాల్లో చర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు పోలీసు వర్గాలు తెలిపారు

## నా హృదయంలో ఇండియాకు ప్రత్యేక స్థానం..



**- భారత్‌లో తనకు చాలా గొప్ప స్వాగతం లభించిందన్న మిస్ వరల్డ్**
**- భిన్నత్వంలో ఏకత్వం స్ఫూర్తి తనకు బాగా నచ్చిందన్న ప్రపంచ సుందరి**

హైదరాబాద్,మార్చి20,(నిజం చెపుతాం) భారత్‌లో తనకు చాలా గొప్ప స్వాగతం లభించిందని, తన హృదయంలో ఈ దేశానికి ప్రత్యేక స్థానం ఉంటుందని మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవా చెప్పారు. భారత సంస్కృతి, కళలు చాలా గొప్పగా ఉన్నాయన్నారు. భిన్నత్వంలో ఏకత్వం అనే భావన ఎంతో గొప్పదని పేర్కొన్నారు. మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ ఏర్పాట్లపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ... "ఎన్నో భాషలు ఉన్నా అందరూ ఐక్యంగా ఉండటం భారత్ స్ఫూర్తి.

## వచ్చే ఏడాది నుండి పాదయాత్ర చేస్తా..

- ప్రస్తుతం జిల్లాల పర్యటనలలో ఉన్నానన్న కేటీఆర్
- బీఆర్ఎస్ కార్యక్రమాలకు అద్భుత స్పందన వస్తోందన్న కేటీఆర్
- ప్రజల కోసం బీఆర్ఎస్‌కు అధికారం ఖాయమన్న కేటీఆర్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,మార్చి20,(నిజం చెపుతాం) వచ్చే ఏడాది నుంచి పాదయాత్ర చేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పాదయాత్ర చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం తాను జిల్లాల పర్యటనలను ప్రారంభించానని, డిసెంబర్ వరకు పార్టీని బలోపేతం చేసే కార్యక్రమాల్లో ఉంటానని పేర్కొన్నారు. బీఆర్ఎస్ కార్యక్రమాలకు అద్భుత స్పందన వస్తోందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనను అంతం చేయాలని, ప్రజల కోసం బీఆర్ఎస్‌కు అధికారం అవసరమని ఆయన స్పష్టం చేశారు. ఉద్యమాలు, పోరాటాలు, అధికారం, ప్రతిపక్ష పాత్ర బీఆర్ఎస్‌కు కొత్తేమీ కాదని అన్నారు. కాంగ్రెస్ అరాచక పాలనను అంతం చేయడానికి బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం చారిత్రక అవసరమని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ఫినిక్స్ పక్షిలా పైకి ఎగురుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే బీఆర్ఎస్ ఓడిపోయింది..



**- ముఖ్యమంత్రి పదవి కంటే జెడ్పీటీసీగా గెలిచినప్పుడే ఆనందం కలిగింది**

- మొదటిసారి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న ముఖ్యమంత్రి
- *తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిదన్న*
- *ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి*

**హైదరాబాద్,మార్చి20,(నిజం చెపుతాం) ముఖ్యమంత్రి పదవిని చేపట్టడం కంటే జెడ్పీటీసీగా గెలిచినప్పుడే తనకు ఎక్కువ ఆనందం కలిగిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మొదటిసారి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.**

హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో 'ప్రజాపాలనలో కొలువుల పండుగ' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కారుణ్య నియామకాలు క్రమం తప్పకుండా చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం వల్ల చాలామంది పదేళ్లు నష్టపోయారని ఆయన విమర్శించారు. జాబ్ క్యాలెండర్‌తో పాటు కారుణ్య నియామకాలు కూడా ఇవ్వాల్సిందేనని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిదని ఆయన గుర్తు చేశారు. స్వరాష్ట్రం వచ్చినా నిరుద్యోగుల కల నెరవేరలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు, బడుగుబలహీన వర్గాల వారే పోటీ పరీక్షలకు సిద్ధమవుతారని ఆయన అన్నారు. నిరుద్యోగుల బాధలను ప్రజా ప్రభుత్వం గుర్తించిందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అందుకే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలను ఇచ్చామని తెలిపారు. నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిందని ఆయన అన్నారు. ఉద్యోగాలు ఇవ్వని వారికి ఓట్లు, ఉద్యోగాలు ఎందుకని యువత బీఆర్ఎస్‌ను ఓడించిందని అన్నారు. నిరుద్యోగుల బాధలు తనకు తెలుసని ఆయన అన్నారు. ఉద్యోగ ఖాళీలను పెండింగ్‌లో ఉంచవద్దని ఆదేశించినట్లు చెప్పారు. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలోనే ఫలితాలు వెల్లడించామని ఆయన అన్నారు.



## నేడు, రేపు తెలంగాణలో వర్షాలు

**- ఉష్ణోగ్రతలు రెండు డిగ్రీల వరకు తగ్గే అవకాశం**

ద్రోణి కారణంగా రాగల రెండు రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో రేపు, ఎల్లుండి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. అంతేకాకుండా కొన్ని ప్రాంతాల్లో వడగళ్ల వాన కూడా పడే అవకాశం ఉందని హెచ్చరించింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. ఈ ద్రోణి ప్రభావం వల్ల రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు రెండు డిగ్రీల వరకు తగ్గొచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది.

## బెట్టింగ్ కేసులో టాలీవుడ్ ప్రముఖులు



**రానా, విజయ్ దేవరకొండ సహా పలువురు నటులపై కేసు**

**- బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వ్యవహారంపై పోలీసులు సీరియస్**
**- మొత్తం 25 మందిపై కేసు నమోదు చేసిన మియాపూర్ పోలీసులు**
**- అరెస్టు భయంతో దేశం వదిలి పారిపోయిన యూట్యూబర్లు**

హైదరాబాద్,మార్చి20,(నిజం చెపుతాం) తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్స్ వ్యవహారం మరింత ముదురుతోంది. ఈ యాప్స్ ను ప్రమోట్ చేసిన వారిపై తెలంగాణ పోలీసులు సీరియస్ గా దృష్టి సారించారు. ఇప్పటికే పదకొండు మంది సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. తాజాగా మియాపూర్ పోలీసులు మరో 25 మంది సెలబ్రిటీలపై కేసు నమోదు చేశారు. ప్రదీప్ శర్మ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు టాలీవుడ్ హీరోలు దగ్గుబాటి రానా, విజయ్ దేవరకొండలతో పాటు మొత్తం 25 మందిపై కేసు నమోదు చేశారు. ఇందులో నటీనటులు, యూట్యూబర్లు ఉన్నారు. కేసు నమోదైన ప్రముఖులలో ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మి, ప్రణీత, శ్రీముఖి, రీతూ చౌదరి, యాంకర్ శ్యామల, నీతూ అగర్వాల్, విష్ణుప్రియ, వర్షిణి, అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, వసంతి కృష్ణన్, శోభాశెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పద్మావతి, పండు, ఇమ్రాన్‌ఖాన్, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, టేస్టీ తేజ, బండారు సుప్రీత తదితరులు ఉన్నారు. వీరిలో టేస్టీ తేజ మంగళవారం పంజాగుట్ట పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. గురువారం యాంకర్ విష్ణుప్రియ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. యూట్యూబర్లు హర్ష సాయి, పరేషాన్ భాయ్స్ ఇమ్రాన్ అరెస్టు భయంతో దుబాయ్ కి పారిపోయారని ప్రచారం జరుగుతోంది.



## కేటీఆర్‌కు ఏ అర్హత లేదు

**- తండ్రి చాటు బిడ్డ అని ఎద్దేవా**
**- సోనియా, రాహుల్ గాంధీ పేర్లను ఎత్తే అర్హత లేదన్న మంత్రి**
**- అందరికీ ఫలాలు అందించేలా బడ్జెట్ ఉందన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

కేసీఆర్ కొడుకు అని తప్ప కేటీఆర్‌కు రాజకీయ ఓనమాలు కూడా తెలియవని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం అంచెలంచెలుగా ఎదిగారని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేటీఆర్‌కు ఎటువంటి అర్హతలేదని, ఆయన తండ్రి చాటు బిడ్డ అని విమర్శించారు. రేవంత్ రెడ్డి రైతుబిడ్డగా రాజకీయాల్లోకి వచ్చి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారని కొనియాడారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ప్రస్తావించే అర్హత కేటీఆర్‌కు లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు

# ఓరి రాములా ..
# ఇది విన్నావా..లేదా!అయితే ఈ వార్త చూడు



## - రోజుకు రూ.5000 ఇస్తేనే కాపురం చేస్తా అని భర్త కు భార్య వేధింపులు!

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 20 :- రోజుకు రూ.5000 ఇస్తేనే కాపురం చేస్తానని, లేదంటే చనిపోతానని తన భార్య వేధిస్తుందని శ్రీకాంత్ అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి బెంగళూరు - వయ్యాలికావల్ పీస్ లో ఫిర్యాదు చేశారు. ఓ యువతితో 2022లో వివాహం అయ్యింది....కరోన టైమ్ లో శ్రీకాంత్ వర్క్ ఫ్రమ్ హోమ్ ఉండడంతో ఇంటి నుండే పని చేస్తున్నాడు. జూమ్ ద్వారా విధులకు హాజరయ్యే సమయంలో మధ్యలో వచ్చి డ్యాన్స్‌లు చేస్తూ అకారణంగా తిడుతుందని అన్నారు. ఏమైనా అంటే చనిపోతానని బెదిరిస్తుందని,అయిదు వేలు రూపాయలు ఇస్తే నే కాపురం చెయ్యి లేకపోతే ఇలానే చేస్తా అని బ్లాక్ మెయిల్ చేస్తుంది అని భర్త పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

# బాపట్ల జిల్లా హెడ్ క్వార్టర్స్ లో వందే భారత్ ట్రైన్ ఆపాల్సిన అవసరం ఉంది

## - బాపట్ల ఎమ్మెల్యే



బాపట్ల (నిజం చెపుతాం)వందే భారత్ ట్రైన్ బాపట్లలో ఆగేందుకు ఎంపీ , అధికారులతో కలిసి నా వంతు కృషి చేస్తానని ,జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ బాపట్ల జిల్లా హెడ్ క్వార్టర్ లోఉ ఒటున్న తరుణంలో వివిధ అధికారులు, ప్రజలు ప్రతి రోజు బాపట్ల కు వచ్చే అవకాశం ఉంది. అదేవిధంగా బాపట్ల సూర్యలంక తీరం అభివృద్ధి పరంగా, పర్యాటక పరంగా ముందుకు వెళ్తావుంది. తిరుపతి నుండి విజయవాడ నుండి హైదరాబాద్ నుండి పర్యాటకులు ఈ ప్రాంతానికి వచ్చే అవకాశం ఉన్నందున బాపట్ల ఎంపి, జిల్లా కలెక్టర్ ద్వారా వందే భారత్ ట్రైన్ ఇక్కడ నిలుపుదల ఉంటే ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుంది అన్నారు. రాబోయే రోజుల్లో వందేభారత్ ట్రైను ఇక్కడ నిలుపుదల చేయడానికి రైల్వే శాఖకు రిప్రెసెంటేషన్ ఇస్తామని తెలిపారు.

# గ్రామాల్లో వలసలు పెరుగుతున్నాయి..

## - కాకినాడ జిల్లా పలు గ్రామాల్లో బోగస్ మస్టర్ బిల్లులపై దృష్టి పెట్టండి...
## - జిల్లా కలెక్టర్ కు తాటిపాక మధు వినతి..

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ యు కొత్తపల్లి నిజం బ్యూరో ( రామరాజు) మార్చ్ 20 :-ఉపాధి హామీ పనుల్లో అధికార పార్టీ జోక్యం నివారించాలనిఉపాధి హామీల్లో అధికార పార్టీ నాయకుల ప్రమేయాన్ని నివారించాలని, గ్రామాల్లో బోగస్ మాస్టర్ బిల్లులపై దృష్టి పెట్టాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక



మధు డిమాండ్ చేశారు గురువారం ఉదయం యు కొత్తపల్లి మండలం లో పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు ఈ సందర్భంగా వారు బి కె ఎం యు సభ్యత్వం చేర్పించారు ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ కొన్ని మెట్ట ప్రాంతాలలో చాలా గ్రామాల్లో ఇళ్లకు తాళాలు వేసి పట్టణాలకు వలసలు వెళ్లడం జరుగుతోందన్నారు. వ్యవసాయ కూలీలకు జీవించే హక్కును కల్పించేందుకు ఉద్దేశించిన ఉపాధి హామీ చట్టంను పారదర్శకంగా అమలు చేయాలన్నారు. ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను అడ్డుకోవాలన్నారు. చాలా గ్రామాలలో పనులు దొరకకపోగా బ్రతకడం కోసం అప్పులు చేస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు . ఈ అప్పులు తీర్చడానికి ఉన్న గ్రామాలలో పనులు లేవు. దీంతో జీవనం కోసం ఇతర పక్క రాష్ట్రాలకు వలసల బాట పట్టారన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ, వ్యవసాయ కూలీల జీవన పరిస్థితులలో మార్పు రావడం లేదన్నారు. రాజకీయ జోక్యంతో నిర్వీర్యం అవుతున్నది. పూర్తి స్థాయిలో పనులను కూలీలందరికి కల్పించకపోవడంతో వందల సంఖ్యలో కూలీలు జీవనం కోసం వలసలు పోతున్నారు. గ్రామాలలో వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలి. వలసలు నివారించాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు రోజు వేతనం రూ. 700 ఇవ్వాలన్నారు.జాబ్ కార్డులో వున్న అడిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు 200 రోజులు పని దినాలు ఇప్పించాలన్నారు . ఉపాధి హామీలో చేసిన పనికి సకాలంలో వేతనాలు చెల్లించాలి. జిల్లాలో ఇప్పటికే చేసిన పనికి 4 నెలల పెండింగ్ బకాయిలు చెల్లించాలన్నారు. ఉపాధి హామీలో రాజకీయ జోక్యాన్ని, ముఖ్యంగా అధికార పార్టీ నాయకుల ప్రమేయాన్ని నివారించాలన్నారు. ఇప్పటికే గ్రామాలు వదిలి వలసలు వెళ్లిన వారిని తిరిగి గ్రామాలకు రప్పించి ఉపాధి హామీ పనులు కల్పించాలన్నారు. ఉపాధి హామీ చట్టంలో పనిచేసే క్షేత్రస్థాయి సిబ్బంది కి ఉద్యోగ భద్రత కల్పించాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ కారణాలతో తీసివేసిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బందిపై కక్ష సాధింపులు, వేధింపులు నివారించాలన్నారు.జిల్లాలో అనేక గ్రామాల్లో బోగస్ మస్టర్లు వేసి బిల్లులు చేసుకోవడం జరుగుతోందన్నారు. ఇలాంటి వాటిని అరికట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శాఖ రామకృష్ణ, నక్క శ్రీనివాస రావు, గోవింద్ శ్రీను సత్యవతి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడ చూసినా చెత్త కుప్పల మయం

మచిలీపట్నం,మార్చి 20,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో పారిశుధ్యం అటకెక్కింది.పాలకుల మాటలకు,చేతలకు ఎక్కడా పొంతన ఉండటం లేదు.స్వచ్ఛ భారత్, స్వచ్ఛా ఆంధ్ర,స్వచ్ఛ మచిలీపట్నం అంటూ వివిధ పేర్లతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఒక ప్రక్క పచ్చదనం,పరిశుభ్రత అంటూనే మరోపక్క దానిని అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు.అవ్వటానికి జిల్లా ప్రధాన కేంద్రం అయినప్పటికీ దానికి తగ్గ స్థాయిలో పట్టణం పరిశుభ్రత కనిపించటం లేదని ప్రజలు పెదవి విరుస్తున్నారు.లక్షలు,లక్షలు ఖర్చు చేస్తున్నా పారిశుధ్యం అంతంత మాత్రంగానే ఎందుకు ఉంటోందని ప్రజలు నిలదీస్తున్నారు.ప్రధాన రహదారుల వెంబడి సైతం చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి అంటే ఇక మారుమూల ప్రాంతాలలో పారిశుధ్యం ఏ విధంగా వుంటుందో అర్థం చేసుకోవచ్చు. ఒక ప్రక్క ప్రతిరోజూ మున్సిపల్ కార్మికులు చెమటోడుస్తున్నా,మరోపక్క చెత్త కుప్పలు దర్శనం ఇవ్వటానికి ప్రజలుకూడా కారకులే.కొంతమంది ప్రజానీకం పౌరభాధ్యతలు విస్మరిస్తున్నారన్న అపవాదు లేకపోలేదు.ఎందుకంటే ఇంటింటికీ



వచ్చి చెత్త తీసుకోవటానికి పారిశుధ్య కార్మికులు వస్తున్నారు.ఐతే కొంతమంది ఇతర సమయాల్లో కూడా చెత్తను తమ ఇష్టానుసారం రోడ్లపై చెత్త పారేస్తున్నారు.ముఖ్యంగా ప్రైవేటు ఆసుపత్రులు,వాణిజ్య సముదాయాలు,హొటల్స్,తదితర ప్రాంతాలలో చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి.ఇక తోపుడు బల్ల వ్యాపారస్తులు విషయం ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.ఎందుకంటే వారిని నియంత్రించటానికి అధికారులు చేపట్టే చర్యలు ఏమాత్రం సరిపోవు. ఎవరు ఇష్టం వచ్చినట్లు వారు రోడ్లపై చెత్తను పడేస్తున్నారు.కానీ సరిదిద్దాల్సిన మున్సిపల్ అధికారులు ఏమాత్రం చొరవ చూపటం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దానికి తోడు పట్టణంలో ఉన్న 50 వార్డుల్లో 90 శాతం వార్డుల్లో వైసిపి నాయకులే ప్రాతినిధ్యం వహిస్తున్నారు.కానీ రాష్ట్రంలో అధికారంలో ఉంది మాత్రం తెలుగు దేశం పార్టీ.దానికారనంగా ఎక్కువ శాతం మంది వైసిపి కార్పొరేటర్లు వార్డుల్లో కనిపించటంలేదన్న భావన ప్రజల్లో వ్యక్తమవుతోంది.తాము చెప్పింది కార్పొరేషన్ అధికారులు వినటంలేదని వైసిపి కార్పొరేటర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు . పరిపాలన చేజారిపోవటంతో వాళ్ళు కూడా నిరాశ చెందారు. వాళ్ళు కూడా అంటీ అంటనట్లు వార్డుల్లో తిరుగుతున్నారు.కారణాలు ఏవైనా పట్టణంలో మాత్రం పారిశుధ్యం మాత్రం నిరాశ కలిగించే స్థాయిలో వున్నదని ప్రజలు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

# ఈవీఎంల భద్రతకై పటిష్టమైన చర్యలు

## - జిల్లా కలెక్టర్ షాన్ మోహన్..

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు)మార్చి 20: -ఈవీఎం, వీవీపాట్స్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్) భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్దనున్న ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ షాన్ మోహన్.. రెవిన్యూ, ఎన్నికలు అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులు, జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈవీఎం గోదాము భద్రతకు చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం, వీవీపాట్స్ భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని రెవెన్యూ, ఎన్నికల, అగ్ని మాపక శాఖల అధికారులను



ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎంల గోదామును పరిశీలించి నివేదిక పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గోదామును పరిశీలిస్తున్నామని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ వెల్లడించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకట రావు, జిల్లా అగ్నిమాపక అధికారి పీవీఎస్ రాజేష్, కాకినాడ అర్బన్ తహసీల్దార్ వీ జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటి ఎం జగన్నాథం రాజకీయ పార్టీల ప్రతినిధులు జి సాయిబాబా (తెదేపా), ఎస్ అప్పారావు (బీఎస్పీ), బి జయప్రకాష్ (కాంగ్రెస్), కె కృష్ణమోహన్(ఆప్), ఆర్ వెంకటేశ్వరరావు (వైఎస్సార్సీపీ), సీహెచ్ రమేష్ బాబు(బాజపా), టి ఈశ్వరరావు( సీపీఎం), ఎ సత్యనారాయణ (జనసేన) ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి దృష్ట్యా ఈ ఏడాది వడగాలులు వీచే అవకాశం ఎక్కువగా ఉంటుంది..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 20 :-అనుకొని సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అటువంటి ఘటనలు నేపథ్యంలో త్రీ మ్యాన్ కమిటి ద్వారా 24 గంటల్లో నివేదిక అందచెయ్యాలిఅన్నీ పాఠశాలలు,అంగన్వాడి కేంద్రాలను ఒంటి పూట నిర్వహించాలి ఉపాధిహామీ, విద్యా సంస్థలు ఆధ్వర్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలివృద్ధులు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు విషయములో జాగ్రత్తలు తీసుకోవాలి స్వచ్ఛంధ సంస్థలు, పరిశ్రమల ఆధ్వర్యంలో చలివేంద్రాలని ఏర్పాటు చెయ్యాలి.జిల్లా వ్యాప్తంగా అన్ని సి హెచ్ సి, పి హెచ్ సి, హెల్త్ కేంద్రాలలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలిపంచాయతిల ఆధ్వర్యంలో గ్రామాలలో వడగాల్పులు నేపథ్యంలో "టాం టాం నిర్వహించాలి 'కలక్టర్ పి. ప్రశాంతి "వాతావరణ సంస్థ హెచ్చరికల నేపథ్యంలో ఈ ఏడాది ఎండల తీవ్రత ఎక్కువగా ఉండే నేపథ్యంలో వడగాలులు వీచే అవకాశం ఉందని, క్షేత్ర స్థాయిలో మునిసిపల్ , పంచాయతీ అధికారులు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అందులో భాగంగానే ప్రజల్లో అవగాహన కలుగచెయ్యాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు.గురువారం ఉదయం వడగాలులు నేపథ్యంగా స్థానిక కలక్టరేట్ సమావేశ మందిరం నుంచి క్షేత్ర స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో వడగాలులు తీవ్రత దృష్ట్యా సమన్వయ శాఖల శుక్రవారం ఉదయం రెవిన్యూ డివిజనల్ అధికారులు, సాయంత్రం మండల, మునిసిపల్ అధికారులు సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, నిర్దుష్ట కార్యాచరణ ప్రణాళిక అమలు చెయ్యాలని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఇప్పటికే ఎస్ వో పి పై మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందన్నారు. చలివేంద్రాలలో కుండల ద్వారా చల్లని శుద్ధమైన త్రాగునీరు సరఫరా చెయ్యాలని, ఇందుకు స్వచ్ఛంధ సంస్థలు,పరిశ్రమల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ప్రవేటు పాఠశాలల , అంగన్వాడీ కేంద్రాలకు ఒంటి పూట బడులు నిర్వహించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తు, తరగతులు నిర్వహించే వారి విషయంలో ఉపేక్షించే ప్రసక్తి లేదని కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి తనిఖీలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వడగాలులు తీవ్రత దృష్ట్యా చెయ్య తగినవి,చెయ్యకూడని పై గ్రామాల్లో, వార్డుల్లో ప్రచారం చేయడం వైద్య ఆరోగ్యశాఖ మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందన్నారు. వాటిని గ్రామస్థాయిలో, క్షేత్ర స్థాయిలో ప్రచారం కల్పించడం ముఖ్యం అన్నారు. ప్రామాణిక ఆపరేటింగ్ విధానం ( ఎస్ ఓ పి ) పై తగిన మార్గదర్శకాలు క్షేత్ర స్థాయిలో అధికారులు, సిబ్బందికి సమాచారం ఇవ్వడం జరిగింది అని పేర్కొన్నారు. ఉపాధిహామీ కూలీలు పనిచేసే ప్రదేశాల్లో నీడ ఉండేలా టెంట్స్ ఏర్పాటు,త్రాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచడం వృద్ధులు , గర్భిణీలు, బాలింతలు, పాలిచ్చే తల్లులు విషయంలో వారికీ సాధ్యం అయ్యే పనులను ఇవ్వడం, ఎండ తీవ్రత పెరగకుండా సమయ పాలన విషయంలో ముందుగా పనులను ప్రారంభించాలన్నారుఐస్ ఫ్యాక్టరీలను తనిఖీ చేయండి - కలక్టర్. వేసవి దృష్ట్యా ఐస్ సరఫరా చేసే ఫ్యాక్టరీ ల నిర్వహణ వ్యవస్థ దృష్టి పెట్టాలని, శుద్ధమైన నీటితో మాత్రమే ఐస్ తయారు విధానం లో ఉపయోగిస్తున్నారో లేదో తనిఖీ లు చేయాలన్నారు.ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు, అంగన్వాడి కేంద్రాలకు ఒంటి పూట బడులు నిర్వహించాలని కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. పాఠశాలల విషయంలో నిబంధనలు ఉల్లంఘిస్తే జిల్లా పాఠశాల విద్యాధికారి కార్యాలయంలో సూపరింటెండెంట్ నాగేశ్వర రావు సెల్ నెంబరు o919398680029 ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకూ కార్యాలయం పనిచేసే సమయంలో ఫిర్యాదు చెయ్యవచ్చు అన్నారు.రక్షిత, శుద్ధమైన త్రాగునీరు సరఫరా పై నిఘా వ్యవస్థ పెట్టాలని , వో ఆర్ హెచ్ ట్యాంకులు, నీటి సరఫరా చేసే ట్యాంకర్ల నిర్వహణ వ్యవస్థ పై తనిఖీలు నిర్వహించి, నిర్ణీత కాలవ్యవధితో ప్రోటోకాల్ అనుసరించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వడగాలులు తీవ్రత వల్ల అనారోగ్యం పాలు, మరణాలు సంభవిస్తే వారిపై కమిటీ సభ్యులు అధ్వర్యంలో 24 గంటల్లో నివేదిక అందజేయాలన్నారు. తహసీల్దార్, మెడికల్




ఆఫీసర్, పోలీస్ అధికారి సంయుక్తంగా కలిసి పని చేసి నివేదిక అందచేయాలని పేర్కొన్నారు.అంగన్వాడీ కేంద్రాలకు, ఉపాధిహామీ పథకం కార్మికులకు, విద్య సంస్థలకు, తగిన విధంగా వో ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అధికారులు కోరారు. శాఖ పరమైన ఇండెంట్ ఇవ్వాలని కలక్టర్ ఆదేశించారు. ఇప్పటికే పి హెచ్ సి పరిధిలో తగిన స్టాక్ అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.వేసవదృష్ట్యా అధిక లోడు తో వెళ్ళే, సరుకులు తీసుకునే వెళ్ళే భారీ వాహనాలు ప్రయాణాలపై, ప్రయాణికులను తీసుకునీ వెళ్ళే వాహనాల ను తనిఖీలు నిర్వహించాలని కలెక్టరు పి ప్రశాంతి పేర్కొన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు ఆయా వాహనాలు నడిపే వాహన చోదకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. డ్రైవర్లకు తగిన అవగాహన కల్పించడం ముఖ్యం అన్నారు.ఈ సమావేశంలో కే ఆర్ సి సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్ భాస్కర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ బీవీ గిరి, జిల్లా పంచాయతీ అధికారి వి.శాంతామణి,హౌడీఈవో ఎస్ వాసుదేవరెడ్డి, డి ఎల్ డి ఓ పి వీణ దేవి, ఐసిడిఎస్పిడి కే విజయ్ కుమారి, డీఎంహెచ్వో తరపున ఎన్. వసుంధర, జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్, ఇతర సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన నోరు.. ఆరోగ్యకరమైన జీవితం..

## - "డా అడ్డాల "..

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 20 :-స్థానిక రమణయ్యపేట లోని ఆంగన్ వాడి కేంద్రం లోని పిల్లల కు వారి తల్లిదండ్రుల కు కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం సందర్భంగా టూత్ పేష్ట్ లు బ్రష్ లు పౌష్టికాహార పేకెట్లు అందచేశారు.ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ" ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం అనేది ప్రతి సంవత్సరం మార్చి 20 వ తేదీన నోటి పరిశుభ్రత, దాని ప్రాముఖ్యత మరియు నోటి వ్యాధులకు దోహదపడే అంశాల గురించి అవగాహన పెంచడానికి నిర్వహించబడే ఒక ప్రపంచ ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం అని అన్నారు.ఈ సంవత్సరం, ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం యొక్క థీమ్ " సంతోషకరమైన నోరు... సంతోషకరమైన శరీరం "అని ఈ థీమ్ మానసిక ఆరోగ్యం మరియు దంత ఆరోగ్యం మధ్య సంబంధాన్ని నొక్కి చెబుతుందని అన్నారు.ఆపిల్, క్యారెట్లు మరియు సెలెరీ వంటి కరకరలాడే పండ్లు మరియు కూరగాయలు దంతాలను సహజంగా శుభ్రం చేయడానికి సహాయపడతాయనిబీ జున్ను మరియు పెరుగు వంటి పాల ఉత్పత్తులు ఎనామిల్‌ను బలోపేతం చేస్తాయని, బ్యాక్టీరియాకు ఇంధనం ఇచ్చే మరియు కావిటీలకు దారితీసే చక్కెర ఆహారాలు మరియు పానీయాలను తగ్గించాలని కోరారు .ధూమపానం మీ దంతాలను మరక చేయడమే కాకుండా చిగుళ్ల వ్యాధి మరియు నోటి క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా పెంచుతుందని అధికంగా మద్యం సేవించడం వల్ల మీ నోరు ఎండిపోతుందని, దీనివల్ల బ్యాక్టీరియా వృద్ధి చెందడం సులభం అవుతుందని,. ధూమపానం మానేయడం లేదా తగ్గించడం వల్ల మీ నోటి ఆరోగ్యం గణనీయంగా మెరుగుపడుతుందని



అన్నారు. ఎంత అలసిపోయినా సరే, పడుకునే ముందు బ్రష్ చేసుకోవడం మరవకూడదని అన్నారు.ఈ కార్యక్రమం లో డా శ్రీవల్లి, డా యేరూష, డా సిరాజ్ ,చిన్న పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కోదండ రామాలయం ప్రధమ వార్షికోత్సవం



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి మర్చి 20తూర్పుగోదావరి బిక్కవోలు మండలం బలభద్రపురం వెలమపేటలో అత్యంత సుందరంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయం ప్రధమ వార్షికోత్సవం సందర్భంగా వెలమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఉదయం వినాయక,సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ స్వాములవారికి ప్రత్యేక పూజలు జరిపి ఉదయం 5 గంటల నుండి బలభద్రపురంరాయవరం,పందలపాక,కొమరపాలెం,సింగంపల్లి,వెలమ తిమ్మాపురం గ్రామాల భజన బృందం వారిచే దైవ నామస్మరణతో ఏకాహంనిర్వహించారు

# న్యాయవాద వృత్తిలో కోరా సేవలు మరువలేనివి..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 20 :పలువురు సీనియర్ న్యాయవాదులు. కాకినాడ బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ న్యాయవాది, దివంగత కోరా భాస్కర నారాయణమూర్తి స్మృతి చిహ్నంగా నిర్మించిన హాలులో వారి చిత్రపట ఆవిష్కరణ మహోత్సవం ఘనంగా జరిగింది. గురువారం కాకినాడ బార్ అసోసియేషన్ లో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. . మాజీ లోకసభ స్పీకర్ గంటి మోహనచంద్ర బాలయోగి వంటి మహానుభావులతో నారాయణమూర్తి కలిసి పని చేశారని, న్యాయవాద వృత్తిలోనే కాకుండా పలు సేవా కార్యక్రమంలో ఆయన భాగస్వాములయ్యారని తెలిపారు. ఆయన మరణంతారం కాకినాడ బార్ అసోసియేషన్ భవనంలో వారి కుటుంబ సభ్యులు స్మృతికి చిహ్నంగా నిధులు అందజేయడం సంతోషదాయకమని పలువురు న్యాయవాదుల పేర్కొన్నారు.. ఈ సందర్భంగా పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో బొగ్గవరపు గోకుల కృష్ణ, జీవీ కృష్ణ ప్రకాష్, జవహర్ అలీ, రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబెర్ నరహరిశెట్టి రవికృష్ణ, కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ముత్తింటి విశ్వేశ్వరరావు, కార్యదర్శి చెక్కా శ్రీనివాసరావు, నారాయణమూర్తి జూనియర్ న్యాయవాదులు కే వి వి చలపతి, మంగా వెంకటేశ్వర రామకృష్ణ, కుటుంబ సభ్యులు ప్రభాకర్, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు..

# చౌటుప్పల్ లో కేటీఆర్ కు ఘన స్వాగతం పలికిన గులాబీ నేతలు



చౌటుప్పల్,మార్చి 20(నిజం చెపుతాం): భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు సూర్యాపేట జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి వెళ్తున్న సందర్భంగా చౌటుప్పల్ పట్టణకేంద్రంలో మునుగోడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్,మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసిలు పెద్దింటి బుచ్చిరెడ్డి,కర్నాటి వెంకటేశం,బిఆర్ టియు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి,కొత్త పర్వతాలు యాదవ్,ముప్పిడి శ్రీనివాస్ గౌడ్,చిన్నం బాలరాజు కురుమ,మెట్టు మహేశ్వర్ రెడ్డి, గుండెబోయిన వెంకటేష్ యాదవ్, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,ఉడుగు మల్లేష్ గౌడ్,గుండెబోయిన అయోధ్య యాదవ్,సుర్వి మల్లేష్ గౌడ్,మునుకుంట్ల నరసింహ గౌడ్, బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి,ఎండీ హతర్ పాషా,నలపరాజు రమేష్,మున్నా,చెక్క రాములు,చెవగోని మహేష్,జువ్వి శివ, బాలగోని శ్రీనివాస్,బండ్ల శ్రీకాంత్,దోర్నాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఈవీఎంలుకు భద్రతకు పటిష్ట చర్యలు






**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్.**

కాకినాడ, మార్చ్ 20 (నిజం ప్రతినిధి): ఈవీఎం, వీవీపాట్స్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్) భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్దనున్న ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. రెవిన్యూ, ఎన్నికలు అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులు, జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈవీఎం గోదాము భద్రతకు చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం, వీవీపాట్స్ భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని రెవెన్యూ, ఎన్నికల, అగ్ని మాపక శాఖల అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎంల గోదామును పరిశీలించి నివేదిక పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గోదామును పరిశీలించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట రావు, జిల్లా అగ్నిమాపక అధికారి పీవీఎస్.రాజేశ్‌బీ కాకినాడ అర్బన్ తహసీల్దార్ వీ.జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటి ఎం.జగన్నాథం రాజకీయ పార్టీల ప్రతినిధులు జి.సాయిబాబా (తెదేపా), ఎస్.అప్పారావు (బీఎస్పీ), బి.జయప్రకాష్ (కాంగ్రెస్), కె. కృష్ణమోహన్(ఆప్), ఆర్. వెంకటేశ్వరరావు (వైఎస్సార్సీపీ), సీహెచ్.రమేష్ బాబు(భాజపా), టి.ఈశ్వరరావు( సీపీఎం), ఎ. సత్యనారాయణ (జనసేన) ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెకనైజడ్ ఫిషింగ్ బోట్లకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి


**- శాసనసభలో వనమాడి కొండబాబు**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 20 :=ప్రకృతి వైపరీత్యాలు వల్ల నష్టపోతున్న మత్స్యకారుల మెకనైజడ్ ఫిషింగ్ బోట్లకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని శాసనసభ్యులు వనమాడి కొండబాబు గురువారం శాసనసభలో ప్రస్తావించారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ సముద్రంలో వేట చేయు మెకనైజెడ్ బోట్లు కాకినాడ జిల్లాలో 395 మరియు మోటరైజెడ్ బోట్లు 3694 ఉన్నాయిని, ఇటీవల కాలంలో సముద్రంలో సంభవించు ప్రకృతి వైపరీత్యాల వల్ల మరియు అగ్ని ప్రమాదాల వలన కొన్ని బోట్లు పూర్తిగా నష్టపోవుట జరిగినదిని, దీని వలన బోటు యజమాని ఆర్థికంగా చాలా నష్టపోవుట జరుగుతున్నదని, ఈ పరిస్థితి నుండి మత్స్యకారులను రక్షించుటకు ఒక సమగ్రమైన ఇన్సూరెన్స్ పాలసీ అవసరమని, పాండిచ్చేరి గవర్నమెంట్ జీవో నెంబర్:15 (%ఙ%. 1-06-2009) ద్వారా మత్స్యకారుల బోట్లకు ఇన్సూరెన్స్ పథకమును అమలు చేస్తుందని, ఈ పథకంలో భాగంగా జీవో ఎంఎస్ నెంబర్ : 02/ ఎఫ్ వై తేదీ. 02-06-2023 ద్వారా మత్స్యకారుడు తన బోటుకు చెల్లించిన ప్రీమియం నుండి 90 శాతం వెనుకకు పొందుట జరుగుతుందిని, ఈ పథకం ద్వారా పాండిచ్చేరి ప్రభుత్వం 15 హెచ్ పి లేదా అంతకంటే ఎక్కువ ఇంజన్ సామర్థ్యం కలిగిన అన్ని బోట్లకు వర్తింప చేస్తుందని, ఈ పథకం వలన బోటు యజమానులకు ఆర్థికపరమైన భద్రత కలుగుతుందని, పాండిచ్చేరి ప్రభుత్వం ప్రస్తుతం యునైటెడ్ ఇన్సూరెన్స్ కంపెనీ మరియు నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా ఈ పథకాన్ని అమలు చేస్తుందని, కాబట్టి ఈ ఇన్సూరెన్స్ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న అన్ని యాంత్రిక పడవలకు వర్తింప చేయడానికి గల అవకాశాలు పరిశీలించి కేంద్ర ప్రభుత్వ పథకమైన ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ( పి ఎం ఎం ఎస్ వై ) ద్వారా ఈ పథకం అమలు చేసి బోటు యజమానులకు వారి బోట్లకు సంబంధించి ఇన్సూరెన్స్ భద్రత కల్పించాలని కోరుచున్నామని పేర్కొన్నారు.



# ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు....

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 20 :-షారోన్ మినిస్టర్స్ మరియు ఆదరణ ఫౌండేషన్ చైర్మన్ ఇంజేటి సుభాష్ డైరెక్టర్ హైమవతి ఆధ్వర్యంలో ఇంద్రపాలెం నందు ఉచిత మెగా మెడికల్ క్యాంపు. ఇంద్రపాలెం గ్రామంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు శిబిరాన్ని ఏర్పాటు చేసినారు. షారోన్ మినిస్టర్స్ మరియు ఆదరణ ఫౌండేషన్ ఇంజేటి సుభాష్ చైర్మన్ మరియు హైమవతి డైరెక్టర్ ఆధ్వర్యంలో ఇంద్రపాలెం ముసలమ్మ తల్లి గుడి ఎదురుగా అంబేద్కర్ బొమ్మ వీధి నందు ఉచిత మెగా మెడికల్ క్యాంపు ఉచితంగా బీపీ మరియు షుగర్ టెస్టింగ్, అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన ప్రముఖ డాక్టర్లచే ఉచితంగా వైద్యం మరియు మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడ , శారద డెంటల్ క్లినిక్, మరియు అభి నేత్రాలయం వైద్యునిపుణులు వారిచే ఉచితంగా నిరుపేద ప్రజలకు వైద్యం నిర్వహించారు.ఇంజేటి సుభాష్ మాట్లాడుతూ ఈ ఉచిత మెగా మెడికల్ క్యాంపు సుమారు ఉదయం నుండి 300 మంది ఉచితంగా వైద్య సదుపాయాలను పొందినారు. ఈ శిబిరానికి వైద్యం ప్రజలకు ఉచితంగా సేవలు అందించారు. ప్రముఖమైన హస్పటల్ డాక్టర్ మరియు సిబ్బంది చే మెడికవర్ హాస్పిటల్ కాకినాడ ,అభి నేత్రాలయం, శారద డెంటల్ క్లినిక్ డాక్టర్లు అందించిన వైద్య సేవలకు కృతజ్ఞతలు తెలిపినారు.




# అవసరమైనచోట కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

కాకినాడ, మార్చి 20 (నిజం ప్రతినిధి):జిల్లాలో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీతో పాటు అవసరమైన చోట కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. ఎన్నికల అధికారులతో కలిసి జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల వారిగా ఎలక్ట్రోరోల్ సంఖ్య, నియోజకవర్గ స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సూచనలు, సలహాలుబీ బూత్ స్థాయి అధికారులు, ఏజెంట్లు నియామకం, శిక్షణ కార్యక్రమాలు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, ఆధార్ నెంబర్ కు ఎలక్ట్రోరల్ అనుసంధానం చేయడం వంటి అంశాలను ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి..రాజకీయ పార్టీలు ప్రతినిధులతో చర్చించారు. ఈ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ .. ఎన్నికల ప్రక్రియను మరింత పటిష్టం చేసే ఉద్దేశంతో భారత ఎన్నికల సంఘం అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి అవసరమైన సూచనలు, సలహాలు తీసుకుంటుందన్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలోనే కాకుండా ముందుగానే ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ, మార్పులు, చేర్పులు,, తొలగింపు, ఓటర్ల సంఖ్య అనుగుణంగా నూతన పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు వంటి అంశాలపై చర్యలకు భారత ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు ప్రతినిధులు తప్పులు లేని ఓటరు జాబితా తయారీ, పోలింగ్ కేంద్రాల తరలింపు, నూతన పోలింగ్ కేంద్రాల ప్రతిపాదన, పోలింగ్ శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలు, 18-19 వయసుగల యువత ఓటు నమోదు వంటి అంశాలపై తమ సూచనలు, సలహాలు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు తుమ పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలన్నారు. అదేవిధంగా జిల్లా యంత్రాంగం నుంచి అన్ని నియోజకవర్గాల్లో బుత్ స్థాయి అధికారులు(బీ.ఎల్.ఓ) నియమించి, ఏప్రిల్ 15 నాటికి అందరికీ శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. కాకినాడ జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉన్న 1640 పోలింగ్ కేంద్రాల్లో 16,లక్షల 36,916 మంది ఓటర్ల ఉన్నారన్నారు. ఇందిలో 1000-1200 మంది ఓటర్లు 586 పోలింగ్ కేంద్రాల్లోనూ, 1200పైన ఓటర్లు 279 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని ఆయన తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలు నాటికి ఓటర్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో 800-1200 మంది ఓటర్ల ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించి విభాజించనున్నామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రెండు కిలోమీటర్లకు మించి పోలింగ్ కేంద్రం ఓటర్లకు దూరంగా ఉండకుండా తగు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైనన్ని అన్ని సదుపాయాల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. సమావేశంలో డీఆర్వో వెంకటరావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారి ఎం.జగన్నాథం, రాజకీయ పార్టీల ప్రతినిధులు జి.సాయిబాబా (తెదేపా), ఎస్.అప్పారావు (బీఎస్పీ), బి.జయప్రకాష్ (కాంగ్రెస్), కె. కృష్ణమోహన్(ఆప్), ఆర్. వెంకటేశ్వరరావు (వైఎస్సార్సీపీ), సీహెచ్.రమేష్ బాబు(భాజపా), టి.ఈశ్వరరావు( సీపీఎం), ఎ. సత్యనారాయణ (జనసేన) ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బలభద్రపురం గ్రామాన్ని కాపాడండి - అసెంబ్లీలో ఎమ్మెల్యే నల్లమిల్లి

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి మార్చి 20 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలోని ప్రజలు ఇటీవల ఎక్కువగా క్యాన్సర్ బారిన పడటంపై శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అసెంబ్లీ దృష్టికి తీసుకొచ్చారుఈ సందర్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో ఇటీవల దాదాపుగా 200 మంది క్యాన్సర్ వ్యాధి బారిన పడటం చాలా ఆందోళనకరమైన విషయమని ఏ ప్రాంతంలోను లేని విధంగా ఒకే గ్రామంలో రెండు నుండి మూడొందల మంది క్యాన్సర్ బారిన పడి ఇప్పటికి 30 మంది మరణించడం జరిగిందని.దీనికి కారణం అంతుబట్టని పరిస్థితి గత ప్రభుత్వ హయాంలో జగన్మోహనరెడ్డి ప్రత్యేక శ్రద్ధతో అప్పటి ఎమ్మెల్యే అవినీతితో నెలకొల్పిన గ్రాసిం ఇండస్ట్రీ అనే ఒక కెమికల్ ఇండస్ట్రీ వలననే అని ఆగ్రామస్థులుఅభిప్రాయపడుతున్నారూ.సల్ఫ్యూరిక్ యాసిడ్, కాస్టిక్ సోడాలాంటి దాదాపు 56 రకాల కెమికల్స్ ఆ పరిశ్రమ నుండి ఉత్పత్తి కావడం దానివలనే ఇటువంటి అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ప్రజలు భావిస్తున్నారన్నారు.ఫ్యాక్టరీకి సంబంధించిన ముడిసరుకు , ఉత్పత్తుల రవాణా నిమిత్తం వందలాది వాహనాలు గ్రామంలో ప్రయాణించడం వలన వాయు కాలుష్యం, శబ్దకాలుష్యం వస్తుంది అంతేకాక ఫ్యాక్టరీ వలన జలకాలుష్యం కూడా జరుగుతుందని అందరూ భావిస్తున్నారన్నారు అనేకసార్లు కోరినప్పటికీ పర్యావరణ శాఖ ఏ విధమైన శ్రద్ద అక్కడ చూపించడం లేదన్నారు.ఇంతమంది క్యాన్సర్ బారిన పడినందున ప్రభుత్వం శ్రద్ద తీసుకుని అక్కడ ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేసి దీనికి కారణాలను తెలుసుకోవలసిన అవసరం ఉందని కోరారు.ప్రత్యేకంగా పర్యావరణశాఖ, వైద్య ఆరోగ్య శాఖలు ఈ విషయంపై దృష్టి సారించాలని ప్రభుత్వాన్ని సభ ద్వారా కోరుకుంటున్నానన్నారు



# అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదించడం పట్ల హర్షం

**- రేవంత్ రెడ్డి,కి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ధన్యవాదాలు**

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టి కోటి శేఖర్**



సంస్థాన్ నారాయణపురం,మార్చ్20,(నిజం చెపుతాం):బీసీ లలో విద్య ఉద్యోగాల్లో,స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రాజకీయ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదం పొందడం పట్ల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ చట్టం బీసీల మొదటి పోరాట విజయమని పేర్కొన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో అసెంబ్లీలో బిసి రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ చట్టం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,కి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,కి రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,కి మునుగోడు ఎమ్మెల్యే కోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,కి సమస్త బీసీ సమాజం తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామని వట్టి కోటి శేఖర్ అన్నారు.

# శక్కనాయక్, సాయిరామ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



డిండి మార్చి 20: (నిజం చెపుతాం)డిండి మండల పరిధిలోని తవక్లాపూర్, కొత్త తండా గ్రామానికి చెందిన శక్రు నాయక్ మరియు శేషాయికుంట గ్రామానికి చెందిన ఇంజమూరి సాయి రామ్ లకు (సోమవారము) మూడు రోజుల క్రితం జరిగిన బైక్ ఆక్సిడెంట్ లో మరణించిన విషయం తెలుసుకొని బుధవారము సాయంత్రము వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,భరోసా కల్పించిన దేవరకొండ శాసన సభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్.వారితో పాటు డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్ రెడ్డి, నల్లవెల్లి కుర్మా రెడ్డి, బద్య నాయక్ ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,యువజన కాంగ్రెస్

# చలో జనగామ పోస్టర్ ఆవిష్కరణ



ఆలేరు మార్చి 20 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి బైరి మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని డిమాండ్ తో జనగామ చౌరస్తాలో మార్చి 21న గౌడ సంఘాల సమన్వయ వేదిక ఆధ్వర్యంలో తలపెట్టిన ఛలో జనగామ ఒక్క రోజు దీక్ష పోస్టర్ ను గురువారం నాడు గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సదానంద గౌడ్,దూసరి అంజయ్య గౌడ్,బిమగాని నర్సింహులు గౌడ్,దంతూరి వెంకటేష్ గౌడ్,దూసరి మురళీ గౌడ్, కోళ్ల నరేష్ గౌడ్,దూడల సాగర్,నల్లమాస కృష్ణ గౌడ్,బాల్నే వెంకటేష్ గౌడ్,చీకట్ల నర్సయ్య గౌడ్,చెక్కిళ్ళ క్రాంతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ పెంపు పై హర్షం



వలిగొండ మార్చి 20 (నిజం చెపుతాం) మండల కేంద్రంలో బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి బిసి రిజర్వేషన్ పెంపుపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీ బిల్లు పై సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పబ్బు ఉపేందర్ బోస్, మాజీ ఎంపీపీ నూతన రమేష్ రాజు, మార్కెట్ డైరెక్టర్ దానయ్య, బత్తిని లింగయ్య, రాచమల్ల తిరుపతయ్య, పబ్బు సురేందర్, కంకల కిష్టయ్య, బత్తిని సహదేవ్, ఏమే లింగస్వామి, బత్తిని రవి, మాజీ ఎంపిటిసి మల్లేశం, చిత్తాపురం నరసింహ, యువజన సంఘం నాయకులు బత్తిని చిన్న నాగేష్, బీసీ నాయకులు బుడిగె మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకంలో నిరుద్యోగ యువతకు చిక్కులు

**- రేషన్ కార్డ్ లేకపోవడంతో అర్హత కోల్పోతున్న యువత**

**- ప్రభుత్వం తక్షణమే స్పందించి నిబంధనలు మార్చాలి**

**- రిషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి**



రామన్నపేట మార్చి 20 (నిజం చెపుతాం)రాజీవ్ యువ వికాస్ పథకంలో నిరుద్యోగ యువతకు చిక్కులు పడుతున్నారని రిషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులకు అవకాశం కల్పించకపోవడంతో 12 సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకునే అవకాశం లేక పెళ్లిళ్లు జరిగి వేరుగా నివాసం ఉంటున్న ఎందరో యువకులు ఇంకా తల్లిదండ్రుల రేషన్ కార్డులోనే కొనసాగుతూ వచ్చారు కానీ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించడంతో నిబంధనలు ప్రకారం పాత రేషన్ కార్డులు డిలీట్ అయితేనే కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకునే పరిస్థితి ఉండడంతో పలువురు యువకులు డిలీట్ ఆప్షన్ ద్వారా పాత రేషన్ కార్డులు డిలీట్ అయ్యారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు యువతకు చేయూతనందించేందుకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని తీసుకొని వచ్చింది. ఎంతో ఆశగా శిక్షణతో పాటుగా సబ్సిడీ రుణాలు లభిస్తాయని ఉపాధి పొందవచ్చు అని ఆశతో ఈ పథకాన్ని దరఖాస్తు చేసుకోవడానికి మీ సేవా సెంటర్లకు వెళ్తే అక్కడ నిర్వాహకులు వివరాలు నమోదు చేసిన క్రమంలో రేషన్ కార్డ్ ఆప్షన్ వచ్చేసరికి ఇంతకుముందు పాత కార్డు డిలీట్ అయిన కారణంగా ఆ నెంబర్ ఎంటర్ చేస్తే దరఖాస్తులు రిజెక్ట్ అవుతున్నాయని చెప్పడంతో యువకులు చాలా మంది నిరుత్సాహ పడుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ప్రియదర్శిని మేడి సూచించారు.

# బిజెపి ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం

వలిగొండ మార్చి 20 (నిజం చెపుతాం భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో వన్ నేషన్-వన్ ఎలక్షన్, మరియు మాన్య అటల్ బిహారీ వాజపేయి శతజయంతి ఉత్సవాల సంబంధించి వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి హాజరై మాట్లాడుతూ దేశంలో ఒకేసారి అన్ని ఎన్నికలు నిర్వహించడం ద్వారా ప్రజల పైన చాలా ఆర్థిక భారాన్ని తగ్గించవచ్చు అని, అదేవిధంగా ప్రభుత్వాలు ప్రజలకు అందించే సంక్షేమ ఫలాలు ఎలాంటి అవరోధాలు లేకుండా అందించవచ్చని ఆయన అన్నారు. ఈ అంశాలను అందరు కార్యకర్తలు తమ తమ గ్రామాల్లో చర్చగోష్టలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేయాల్సిందిగా తెలియజేశారు. అలాగే మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి శతాజయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు. వాజ్ పేయ్ చేసినటువంటి సేవలను ప్రజలకు తెలియజేసి, వారి పైన కళారూపాలను రూపొందించి జిల్లాలో జరిగే వర్క్ షాప్ లో ప్రదర్శించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అటల్ శతజయంతి జిల్లా కన్వీనర్ కొప్పుల యాదిరెడ్డి, వన్ నేషన్ వన్ ఎలక్షన్ మండల కో కన్వీనర్ మంద నరసింహ, అటల్ శతజయంతి మండల కన్వీనర్ లోడే లింగస్వామి, మాజీ ఉపసర్పంచ్ మైసొల్ల మచ్చగిరి, జిల్లా నాయకులు కందుల తానేష, బచ్చు శ్రీనివాస్, మండల నాయకులు డోగిపర్తి సంతోష్, అప్పిశెట్టి సంతోష్, ఎదురుగట్ల వెంకటేశం, మందుల నాగరాజు, యువమోర్చా నాయకులు బుంగమట్ల మహేష్, రేగురి అమరేందర్, ఆమనగంటి శివకుమార్, మోర్చాల అధ్యక్షులు పల్లెర్ల నరసింహ, కొత్త రామచంద్ర యాదవ్, పాతకోట నరేష్, జంగయ్య ,నాగెల్లి పాండు, కీర్తి వెంకటేశం, రావుల పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఒకే దేశం ఒకే ఎన్నిక పై ప్రజలకు అవగాహన కల్పించాలి

ఆలేరు మార్చి 20 (నిజం చెపుతాం) భారతదేశంలో ఒకేసారి ఎన్నికలు కాకుండా రాష్ట్రాలలో తరచూ జరిగే ఎన్నికలతో ప్రజాధనం దుర్వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యపరచాలని బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.గురువారం ఆలేరులో ఒకే దేశం ఒకే ఎన్నిక పై మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యాశాల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు.దేశం ఆర్థిక పురోగతి సాధించాలంటే దేశవ్యాప్తంగా ఒకటేసారి ఎన్నికలు జరగాలని తెలిపారు.పలుసార్లు ఎన్నికలు జరగడం వల్ల ప్రజాధనం దుర్వినియోగంతో పాటు సామాన్యులు ఆర్థిక భారంతో ఎన్నికల్లో పోటీ చేయలేకపోతున్నారు.1967 వరకు జమిలి ఎన్నికలు జరిగాయని కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంటును రద్దు చేయడంతో ప్రస్తుతం దేశంలో దేశంలో,రాష్ట్రాలలో వేరువేరుగాఎన్నికలు జరగడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందడంలో జాప్యం జరుగుతుందనీ,దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు.అనంతరం మండల శాఖ ఆధ్వర్యంలో ఆయనను పూల దండలు చాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్,జిల్లా కౌన్సిల్ నెంబర్ బోగ శ్రీనివాస్,ఒకే దేశం ఒకే ఎన్నిక మండల కన్వీనర్ బైరి మహేందర్ గౌడ్,శేషత్వ అమరేందర్,జిల్లా యువ మోర్చా అధికార ప్రతినిధి తెరల శంకర్,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి తండా ప్రశాంత్,ఉపాధ్యక్షులు సుదగాని సురేష్,కంతి రవి,మహిళా మోర్చ మండల అధ్యక్షురాలు అర్చన, సీనియర్ నాయకులు ములుగు రాజు,కటికే వెంకటేష్,బూత్ అధ్యక్షులు కాంద్రాజు శ్రీను,వడ్డేపల్లి కిషన్,గద్దం సందీప్,వాసు శ్యామల శ్రీకాంత్,గజరాజుల శంకర్,గాజుల సారయ్య,గంధం కృష్ణమూర్తి,శ్రీకాంత్,కిషోర్,నగేష్, బాను,శివ తదితరులు పాల్గొన్నారు.



# సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తిరందాసు గోపి 8వ వర్ధంతి

**- కార్మిక వర్గ పోరాటాలను ఉధృతం చేయడం ద్వారానే తిరందాసు గోపి గారికి నిజమైన నివాళి**

**- జిల్లా సెమినార్ లో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ భూపాల్**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 20(నిజం చెపుతాం)ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గ పోరాటాలను ఉధృతం చేయడం ద్వారానే తిరందాసు గోపి గారికి నిజమైన శ్రద్ధాంజలి అని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ భూపాల్ అన్నారు. గురువారం రోజున సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తిరందాసు గోపి 8వ వర్ధంతి సందర్భంగా స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అధ్యక్షతన" ప్రభుత్వ విధానాలు - కార్మిక వర్గంపై ప్రభావం" అనే అంశంపై సెమినార్ నిర్వహించడం జరిగింది.ఈ సెమినార్ కి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ భూపాల్ మాట్లాడుతూ... కార్మికోద్యమ నాయకుడిగా అనేక పోరాటాలు నిర్వహించిన గోపి నిరంతరం ప్రభుత్వ విధాలను ప్రశ్నించేవాడని గుర్తుచేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 3 లక్షల 4 వేల 965 కోట్ల బడ్జెట్ లో కార్మిక శాఖకు కేటాయించింది కేవలం 900 కోట్లు మాత్రమే నని రాష్ట్రంలో ఉన్న కోటి యాభై లక్షల కార్మికులకు ఏవిధంగా ఉపయోగపడదని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని ఈ లేబర్ కోడ్ లు ఏప్రిల్ 01 నుండి అమలులోకి వస్తున్నాయని దీని వల్ల కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రపంచ వ్యాపితంగా కార్మిక వర్గం పోరాడి 8 గంటల పని విధానం సాధించుకుంటే మోడీ తెచ్చే లేబర్ కోడ్ ల వల్ల పరిశ్రమల యాజమాన్యాలు12 గంటలకు పైగా కార్మికులతో శ్రమదోపిడి చేసుకునే వెసులుబాటు యాజమాన్యాలకు కల్పించిందని విమర్శించారు.లేబర్ కోడ్ ల ద్వారా పర్మినెంట్ ఉద్యోగులు అనే పద్ధతికి స్వస్తి పలికి ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయ్ విధానం తీసుకువచ్చిందని,పరిశ్రమలో యూనియన్ ఏర్పాటు అనేది రానున్న రోజులలో ప్రశ్నార్ధకంగా మారనుందని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కార్మిక వ్యతిరేకిగా కార్పొరేట్ అనుకూలంగా పనిచేస్తుందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన 50 లక్షల, 65 వేల 345 కోట్ల బడ్జెట్ లో కార్మికుల సంక్షేమం గురించి ప్రస్తావించలేదని విమర్శించారు. సెమినార్ లో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్ గారు మాట్లాడుతూ...నిత్యం దేశ భక్తి గురించి మాట్లాడే మోడీ అధికారంలోకి రాక ముందు దేశం అప్పు 55 లక్షల కోట్లు అయితే మోదీ అనంతరం మన దేశం అప్పు181లక్షల కోట్లకు చేరుకుందని దేశాన్ని అప్పుల పాలుచేశాడని దేశ బడ్జెట్ లో 25 శాతం బడ్జెట్ కేవలం వడ్డీలుచెల్లించడానికి సరిపోతుందని తెలియజేశారు. తీరందాసు గోపి కార్మిక హక్కుల కోసం పనిచేశాడని తను మన మధ్యలేకపోయిన తను నమ్మిన పోరాట మార్గంలో కార్మికులు నడవాలని అందుకోసం కార్మిక వర్గ పోరాటాలను ఉధృతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సెమినార్ లో సీనియర్ కామ్రేడ్ సంగు నరేందర్,సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం,జిల్లా ఉపాధ్యక్షులు యండి పాషా, గొరిగే సోములు, జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం ఈశ్వర్,సిఐటియు జిల్లా కమిటి సభ్యులు పైళ్ల గణపతిరెడ్డి,పొట్ట యాదమ్మ,బందెల భిక్షం,బత్తుల దాసు, కసగోని లలిత,మోరిగాడి రమేష్,గాడి శ్రీను,మంచాల మధు, పుప్పాల గణేష్, పోతరాజ్ జహంగీర్, నాయకులు సంతోష, పుష్ప,శ్రీధర్,మీసాల రవి, అలివేలు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## పదో తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు:ఎంఈఓ రమేష్



రాజపేట, మార్చి 20 (నిజంచెపుతాం) నేటి నుండి జరగబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తిచేసినట్లు రాజాపేట విద్యాశాఖ అధికారి రమేష్ తెలిపారు. మండల కేంద్రంలో విద్యాశాఖ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పరీక్షల నిర్వహణకు మండలంలో మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రాజాపేట,రాజాపేట బాలికలు, రఘునాథపూర్ ఉన్నత పాఠశాలలో కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా 429 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు,పరీక్షల దృష్ట్యా పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల దూరం వరకు 144 వ సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్ష నిర్వహించే ప్రాంతంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని తహసీల్దార్ ఉత్తర జారీ చేశారని,విద్యార్థులు 30 నిమిషాల ముందు వచ్చేవిధముగా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ తరపున విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా హాజరత్ ఖాజ సయ్యద్ యూసుఫొద్దీన్ 76వ గందోత్సవము




డిండి మార్చి 20: (నిజం చెపుతాం) డిండి మండల కేంద్రంలోని శ్రీ హజరత్ కాజా సయ్యద్ షా అమీరుద్దీన్, శ్రీ హజరత్ కాజా సయ్యద్ షా యూసుఫ్ దిన్ 76వ వరిశేషరీఫ్ గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ఉత్సవాలలో భాగంగా డిండి పట్టణానికి చెందిన బాబా సరిపోద్దిన్ గారి ఇంటి నుండి గంధం బయలుదేరి మహబూబ్ సుహాని దర్గా వద్ద పాతిహాలు నిర్వహించిన అనంతరం గంధం దర్గా వద్దకు చేరింది. దర్గా వద్ద స్వామివారికి దట్టీలు మా లేదా పూలు సమర్పించి భక్తుల తమ మొక్కలను చెల్లించుకున్నారు. అనంతరం ఇఫ్తార్ విందుతోపాటు భక్తులకు అన్నదానం చేశారు. రాత్రి నిర్వహించిన కవ్వాలి కార్యక్రమం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో దర్గా పీఠాధిపతులు శ్రీ హజరత్ కాజా సయ్యద్ షర్ఫుద్దీన్, అబ్దుల్ ఖాదర్, ఉమర్, అయ్యూబ్, రషీద్, ఖయ్యూమ్ కలీమ్, రహమాన్, నసేర్, దర్గా కమిటీ సభ్యులు సైదులు, నారాయణ, చంద్రయ్య, చాంద్ పాషా, కర్ణాకర్ రెడ్డి, గంగాధర్, బాబా శర్ఫొద్దిన్, మల్లయ్య, వెంకటయ్య, వెంకట్ రెడ్డి , మోహన్లాల్, అహ్మద్, ఇంతియాజ్, అమీర్, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి



ఆలేరు మార్చి 20 (నిజం చెపుతాం)మార్చి 21వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానుండగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలో పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎం.ఈ.ఓ ఎర్ర లక్ష్మి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు పట్టణంలో మొత్తం 3 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అవి జడ్.పీ.హెచ్.ఎస్ లో ఎం 200,శ్రీ రామ కృష్ణ విద్యాయం లో - 200, జే.ఎం.జే ఉన్నత పాఠశాల లో ఎం 185 మంది వద్యార్థులు,మొత్తంగా ఆలేరు మండలంలో 585 విద్యార్థులు మార్చి 21వ తేదీన జరగబోయే ఎస్.ఎస్.సి మార్చి 2025 బోర్డు పరీక్షలకు హాజరు అవుతున్నట్టు తెలిపారు.అలాగే పరీక్షల్లో ఎలాంటి ఎలాంటి అవకతవకలు జరగకుండా చీఫ్ సూపరెంటెండెంట్,డిపార్ట్మెంట్ ఆఫీసర్లు మరియు ఇన్విజిలేటర్లకు కి సమావేశం నిర్వహించి తగు సూచనలు అందించారు.విద్యార్థులు ఒక గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, మంచి ఉత్తీర్ణత సాధించి మండలాన్ని జిల్లాలో ముందు ఉంచాలని తెలిపారు.

## అంగన్వాడీ భవన మరమ్మతులకు ఆర్థిక సాయం అందజేసిన జెల్లా పరమేష్ గౌడ్




రాజపేట,మార్చి20(నిజంచెపుతాం)రాజపేట మండలం బేగంపేట గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ 2 లో తరగతి గది పెచ్చులూడి విద్యార్థులకు ఇబ్బందికరంగా మారడంతో విషయం తెలుసుకొని చలించి పోయిన బీజేపీ జిల్లా నాయకులు,సామాజికవేత్త,జెల్ల ఫౌండేషన్ చైర్మన్ జెల్లా పరమేష్ గౌడ్ తరగతిగది మరమ్మత్తుల కోసం రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో జెల్లా పరమేష్ యువసేన సభ్యులు కొత్తపల్లి ప్రసాద్,పేట నగేష్, పల్ల పవన్,చిన్నం బాలస్వామి,తులసి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## “రాజీవ్ యువ వికాస్ పథకంలో నిరుద్యోగ యువతకు చిక్కులు”

### - “తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ వడ్డేబోయిన శ్రీదర్”

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 20(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకోవడంలో అనేక చిక్కులకు గురవుతున్న యువత ఈ సంధర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ...రేషన్ కార్డ్ లేకపోవడంతో అర్హత కోల్పోతున్న యువత ప్రభుత్వం తక్షణమే స్పందించి నిబంధనలు మార్చాలి.రాజీవ్ యువ వికాస్ పథకంలో నిరుద్యోగ యువతకు చిక్కులు పడుతున్నారు. అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులకు అవకాశం కల్పించకపోవడంతో 12 సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకునే అవకాశం లేక పెళ్లిళ్లు చేసుకున్న...కొత్త రేషన్ కార్డులు లేకపోవడంతో ఇంకా తల్లిదండ్రులతో రేష కార్డులకు దరఖాస్తు చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు యువతకు చేయూతనందించేందుకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని తీసుకొని వచ్చింది.ఎంతో ఆశగా సబ్సిడీ రుణాలు లభిస్తాయని ఉపాధి పొందవచ్చు అని ఆశతో ఈ పథకాన్ని దరఖాస్తు చేసుకోవడానికి ఈ సేవా సెంటర్లకు వెళ్తే అక్కడ నిర్వాహకులు వివరాలు నమోదు చేసిన క్రమంలో రేషన్ కార్డ్ ఆప్షన్ వచ్చేసరికి ఇంతకు ముందు పాత కార్డు డిలీట్ అయిన కారణంగా ఆ నెంబర్ కొడితే దరఖాస్తులు రిజెక్ట్ అవుతున్నాయని చెప్పడంతో యువకలు చాలా మంది నిరుత్సాహ పడుతున్నారు అని వెంటనే ప్రభుత్వా అధికారులు స్పందించిలని వడ్డేబోయిన శ్రీధర్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గడసంత సంతోష్,దొంతిరసం శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## యువత బెట్టింగ్ డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

### -ఎస్ ఐ యుగంధర

వలిగొండ మార్చి 20 (నిజం చెపుతాం)మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94 వ వర్ధంతి గోడపత్రికను గురువారం ఆవిష్కరించిన ఎస్.ఐ యుగంధర్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత బెట్టింగ్ లకు, డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు. క్రికెట్ ఐపీఎల్ ఆటలు నడుస్తున్న సందర్భంగా యువత బెట్టింగ్లు, ఆన్లైన్ గేమ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. యువత ఆన్లైన్ గేమ్స్ ఆడి డబ్బులు పోగొట్టుకోవడమే కాకుండా తమ విలువైన ప్రాణాలను క్షణికావేశంలో తీసుకుంటూ కుటుంబాలకు శోకాన్ని మిగిలిస్తున్నారన్నారు. బెట్టింగులకు పాల్పడవద్దని, ఆన్లైన్ గేమ్ కు దూరంగా ఉండాలని, తమ విలువైన జీవితాన్ని మహనీయుల ఆలోచన విధానాన్ని ఆదర్శం తీసుకొని యువత సమాజానికి సేవా దృక్పథం వైపు నడుచుకోవాలని యువతకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి మహేష్, పెరబోయిన మహేందర్, బీసీ సంఘం జిల్లా నాయకులు సాయిని యాదగిరి, సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్, మారోజు నరసింహాచారి, అయిలపాక స్వామి, గుంటోజు నరసింహ, బొడిగె సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.




## అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదించడాన్ని స్వాగతిస్తున్నాం

### - బీసీ రిజర్వేషన్ల పెంచుతూ చట్టం చేసిన సీఎంకు,బిల్లుకు మద్దతు పలికిన రాజకీయ పార్టీలకు హర్షం వ్యక్తం చేస్తున్నాం

### -బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 20(నిజం చెపుతాం)బీసీలకు విద్యా,ఉద్యోగాల్లో మరియు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రాజకీయ రిజర్వేషన్ లను 42 శాతం పెంచుతూ...తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం హర్షనీయమని బీసీ సంక్షేమ సంఘంజిల్లా అధ్యక్షుడు కొత్త నరసింహస్వామి గురువారం రోజు జరిగిన కృతజ్ఞత కార్యక్రమంలో మాట్లాడుతూ...హర్షం వ్యక్తం చేశారు.ఈ చట్టం బీసీల మొదటి పోరాట విజయం అని ఆయన ప్రకటించారు.కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ చట్టం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు,మా యాదాద్రి భువనగిరి జిల్లా నుండి ప్రభుత్వ విప్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న బీర్ల ఐలయ్యకి, భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డికి,ఇదే సమయంలో ఈ బిల్లుకు బేషరతుగా మద్దతు తెలిపిన బిఆర్ఎస్, బీజేపీ,ఎంఐఎం,సీపీఐ పార్టీల నేతలకు,బీసీ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆయన తెలిపారు.బీసీ బిల్లు ఆమోదం తదుపరి అమలు కోసం ఢిల్లీ కేంద్రంగా జరిగే పోరాటం పైన అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు పేరపు రాములు,భువనగిరి నియోజకవర్గం నాయకులు సాబన్ కార్ వెంకటేష్,భువనగిరి పట్టణ నాయకులు గాజుల క్రాంతి కుమార్,వలిగొండ మండలం అధ్యక్షులు సాయిని యాదగిరి,యాదిగుట్ట మండలం అధ్యక్షులు అశోక చారి,విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షులు దేవరకొండ నరసింహ చారి,నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు ప్రేమ్ కుమార్,ఏషాల ఉమాకాంత్,భాష పెల్లి ఆంజనేయులు చారి, పల్లెర్ల విజయ్,కంభంపల్లి శ్రీరాములు,జంపల్లి ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద చేనేత కుటుంబంలో వికసించిన ఆణిముత్యం

### - ఒకేసారి పలు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ఏలె సుభాష్ చంద్రబోస్

సంస్థాన్ నారాయణపురం,మార్చి20,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు ఏలే నర్సింహ్మా-పారిజాత ల కుమారుడు ఏలే సుభాష్ చంద్ర బోస్ చదువులో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ఇప్పటికే నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు పురావస్తు శాఖలో,రైల్వే శాఖలో,పోస్టల్ అసిస్టెంట్ గ్రూప్స్,మున్సిపల్ శాఖలో ఉద్యోగాలు సాధించాడు.అయినా మొక్కవోని ధైర్యం,నిర్విరామ కృషి తో ఇటీవల జరిగిన ఎస్ఎస్సి,సిజిఎల్ లో మంచి ర్యాంక్ సాధించి కేంద్ర రక్షణ శాఖలో ఆడిటర్ ఉద్యోగమూ సాధించాడు.నిరుపేద చేనేత కుటుంబములో జన్మించిన ఏలే సుభాష్ చంద్ర బోస్ ప్రతిభకువిద్యావంతులు,గ్రామస్తులు,పలువురు,అభినందనలు తెలిపారు.



## మెగా హెల్త్ క్యాంపు




గార్ల, మార్చి 20, నిజం న్యూస్:-జిల్లా డి యం హెచ్ ఓ డా.మురళీధర్, ముఖ్య అతిధిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని తెలిపారు. విపరీతంగా పెరుగుతున్న ఎండలకు ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని మురళీధర్ అన్నారు.ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్, రాజ్ కుమార్ జాదవ్, మాట్లాడుతూ సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం ఆరోగ్యకరం, సురక్షితం అన్నారుఎవరికైనా వడదెబ్బ తగిలితే వెంటనే స్థానిక వైద్య సిబ్బందిని, వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలన్నారు.దాదాపు 184 మందిని ఓపి చూడడం జరిగింది, ఇందులో అందరికీ జనరల్ చెకప్ తో పాటు బీపీ షుగర్, చెవి ముక్కు గొంతు, స్త్రీ వైద్య నిపుణులచే స్త్రీలను కూడా పరీక్షలు చేయడం జరిగాయి. హెచ్ఐవి /ఎయిడ్స్, సుఖ లైంగిక వ్యాధుల పై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్స్, సిబ్బంది, సంబంధిత అధికారులు, రాజ్ కుమార్ జాదవ్, శివకుమార్, అవినాష్, శ్రీలక్ష్మి.శివ, అరుణ్, సక్కు భాయ్, జయరాం, ఇస్మాయిల్, వెంకటేశ్వర రావు, లు నందిని, అనిత, సుమతి, రజిత, నవ్య, లు పార్వతి, లలితరెడ్డి, పద్మా, జయ, సుకన్య, స్వప్న, ఆశ వర్కలు ల్యాబ్ టెక్నీషియన్ లు, ఫార్మాసిస్ట్ లు,పంచాయతీ కార్యదర్శి కిషన్ నాయక్, సంపూర్ణ సురక్ష కేంద్రం అవుట్ రీచ్ వర్కర్ మానస, ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ పరీక్షలు



గార్ల, మార్చి 20, నిజం న్యూస్:-గార్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల, మార్చి గురువారం నాటితో, తో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈ నెల ఐదవ తేదీ నుండి ఈరోజు వరకు నిర్వహించిన పరీక్షలు విజయవంతంగా ముగిసాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ బందోబస్తులో సీసీ కెమెరాలు నిఘాలో విజయవంతంగా విద్యార్థిని విద్యార్థులు, భయం లేకుండా, పరీక్షలు రాయడం జరిగింది.దీనికి సహకరించిన డిపార్ట్మెంటల్ ఆఫీసర్, శ్రీనువాస్, మరియు అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందానికి, మండల తాసిల్దార్, స్థానిక పోలీసు డిపార్ట్మెంట్ ఎస్సై రియాజ్, ఎంఈఓ, వీరభద్రం సార్, వైద్య సిబ్బందికి, పత్రికా మిత్రులకు పేరెంట్స్ కు, గ్రామపంచాయతీ బృందానికి, పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సి ఎస్ అడపాల ప్రసాదరావు తెలిపారు.

## మానుకోట కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులుగా చీపిరి యాకయ్య.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 20,( నిజం న్యూస్) కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా మహబూబాద్ పట్టణం గుమ్మడూరుకు చెందిన చీపిరి యాకయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేలారామ్మూర్తి తెలిపారు. గురువారం జరిగిన కేవీపీ జిల్లా విస్తృత సమావేశంలో కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిటీ స్కైలాబ్ బాబు సమక్షంలో ఎన్నికైనట్లు చెప్పారు .చీపిరి యాకయ్య మూడు దశాబ్దాలుగా సామాజిక ఉద్యమాలలో పాల్గొంటున్నారని ఎస్సి ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ఎస్సీ ఎస్టీ కమిషన్ సాధించిన పోరాటంలోఆయన పాల్గొన్నాడని చెప్పారు.కెవిపిఎస్ జిల్లా ఆఫీస్ బేరర్స్ శేషం ప్రశాంత్ సదువాల అనిల్ కుమార్ నిడిగొండ చంటి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సాదుల శ్రీనివాస్ లు హాజరయ్యారు.జిల్లా నాయకులు జిన్నా లచ్చయ్య, చింత ఎల్లయ్య, మందుల యాకూబ్, మందుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు తగిన సౌకర్యాలు కల్పించాలి...

**- ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మౌలిక వసతులు తగిన ఏర్పాట్లను చేయాలి.**

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతిని ధి, మార్చి 20,( నిజం న్యూస్)గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మరిపెడ మండలం సూర్యాపేట రోడ్డులో గల కేజీవిబీ వసతి గృహం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతి గృహంలో పాఠశాలలలో తగిన సౌకర్యాలు కల్పిస్తూ రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, డైట్ మెనూ పక్కాగా పాటించాలని, సూచించారు,రాష్ట్రస్థాయిలో జిల్లాను అత్యుత్తమ ఫలితాలను సాధించుటకు గత కొన్ని రోజుల నుండి ప్రణాళికా ప్రకారం విద్యాశాఖ ముందుకు వెళ్లిందని అందుకు అనుకూలంగా చర్యలు తీసుకొని ప్రతీ సబ్జెక్టు వారీగా విద్యాబోధనలు అందించడం జరిగిందని అన్నారు,రానున్న పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని



విద్యార్థులకు సూచించారు, వసతి గృహం లోని కిచెన్ షెడ్డు, తరగతి గదులను పరిసరాలను పరిశీలించారు,భోజనం సిద్ధం చేసే వారు తగిన జాగ్రత్తలు పాటిస్తూ భోజనం వడ్డించాలని సూచించారు, అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను తనిఖీ చేసి ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్లవారీగా తగిన



మందులు ఓఆర్ఎస్ సిద్ధంగా ఉంచుకోవాలని ఎలాంటి అనారోగ్య సమస్యలు వచ్చిన వెంటనే స్పందించాలని, తీవ్రమైన ఎండల నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలను గ్రామపంచాయతీలు మున్సిపల్ వారిగా విస్తృత ప్రచారం చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు,మందుల స్టాక్ రిజిస్టర్, హాజరు వివరాలను, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వివరాలను తనిఖీ చేసి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు,

## ఇంటింటికి భద్రాద్రి కల్యాణ తలంబ్రాలు

**- వరంగల్ 2 డిపో మేనేజర్ జోత్స్న.**



ఏటూరు నాగారం (ములుగు) మార్చి20 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:తెలంగాణ ఆర్టీసీ వరంగల్ 2 డిపో లాజిస్టిక్ ద్వారా భక్తుల ఇంటికి భద్రాద్రి సీతారాముల కళ్యాణ తలంబ్రాలు బుకింగ్ చేసుకొనే అవకాశం కల్పించినట్లు వరంగల్ 2 డిపో మేనేజర్ వి జోత్స్న గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు.భక్తులు తలంబ్రాల కొరకు ఏటూరు నాగారం బస్టాండ్ కంట్రోలర్ చల్లా శ్రీనివాసు 9441991706 బుక్ చెసుకొని రశీదు తీసుకోవాలన్నారు సీతారాముల కళ్యాణం అనంతరం ఇంటి వద్దకు కార్గో ఏజెంట్ ద్వారా తలంబ్రాలు పంపిణీ చేస్తామని తెలిపారు. సీతారాముల కల్యాణానికి వెళ్లలేని భక్తులు ఈ అవకాశాన్నివినియోగించుకొని సీతారాముల ఆశీస్సులు పొందగలరని కోరారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ ను వెంటనే మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి...

**– హుస్నాబాద్ లో ముస్లింల భూములు ఆక్రమించిన,**

**ముఖ్యమంత్రి కీ విజ్ఞప్తి చేసిన అహ్మద్ ఖాన్, తెలంగాణ ముస్లిం సంఘాల రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 20,( నిజం న్యూస్)హుస్నాబాద్ కు చెందిన తెలంగాణఉద్యమకారుడు,సినీ దర్శకుడు సయ్యద్ రఫీ కుటుంబానికి చెందిన భూమిని అక్రమిం చుకొనుటకు తన అనుచరులతో, దేవాదాయ శాఖ అధికారులతో ప్రయత్నం చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ ను వెంటనే మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసి,అతనిపై చర్యలు తీసుకోవాలి. హుస్నాబాద్ కు చెందిన సయ్యద్ రఫీ తన 265 సర్వే నెంబర్ పట్టా భూమి నుండి ముస్లిం అయి ఉండి కూడా,అక్కడి దేవస్థానానికి 4ఎకరాల4గుంటల విలువైన భూమిని దానం చేయడం జరిగింది.పక్కనే ఉన్న రఫీ కుటుంబానికి చెందిన మరో 32 1/2 ఎకరాల భూమిపై పొన్నం ప్రభాకర్ కన్ను పడింది. ఎలాగైనా ఆ భూమిని కాజేయాలనే ఉద్దేశంతో దేవదాయ శాఖ సిబ్బందిని ఆ భూమి మీదకి పంపించి, అక్కడ “అక్రమ నిర్మాణానికి” ప్రయత్నాలు చేస్తున్న తరుణంలో, రఫీ ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన దేవదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండ సురేఖ దృష్టికి తీసుకుపోవడం, ఆమె స్పందించి,వెంటనే ఆ నిర్మాణాలను నిలిపివేయాలంటూ తమ శాఖ సిబ్బందిని ఆదేశించడం జరిగింది. అయినప్పటికీ, కొండా సురేఖ మాటలు కూడా ఖాతరు చేయని పొన్నం ప్రభాకర్ తన అనుచరులు, దేవాదాయశాఖ అధికారులకు రఫీ భూమిపై పంపించి దౌర్జన్యానికి పాల్పడటం జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీని, అక్కడి ఎమ్మెల్యే పొన్నం



ప్రభాకర్ ను నమ్ముకుని ముస్లింలంతా ఓటు వేసి గెలిపిస్తే, ఈరోజు ఎమ్మెల్యే నుండి మినిస్టర్ అయిన ప్రభాకర్ ముస్లిం భూమికే ఎసరు పెట్టడం ముస్లింలందరికి బాధ కలిగించే విషయం. ఇప్పటికైనా ప్రభాకర్ తన అక్రమాలను అడ్డుకట్ట వేయాలి. ఈ విషయంలో ముఖ్యమంత్రి కల్పించుకొని “ముస్లింల భూములను ఆక్రమించుకుంటున్న పొన్నం ప్రభాకర్ ను మంత్రి పదవి 15 నుండి బర్తరఫ్ చేసి. రఫీ కుటుంబానికి న్యాయం చేయాలి, లేని పక్షంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రమంతా ముస్లింలు కాంగ్రెస్ పార్టీకి నమ్మని పరిస్థితులు ఏర్పడతాయి. పొన్నం ప్రభాకర్ ఇప్పటికైనా మీ పద్ధతి మార్చుకోవాలని ఆయన హెచ్చరిస్తున్నాము.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన గూడూరు మాజీ ఎంపీపీ నూనావత్ రమేష్ నాయక్



గూడూరు ప్రతినిధి మార్చి 20 నిజం చెబుతాం గూడూరు గ్రామ పంచాయతీ పరిధిలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ 5 లక్షల రూపాయల నిధులను మహు-బాద్ పార్లమెంటు సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ గారి సహకారం తో మంజూరు అవ్వగా అట్టి సీ సీ రోడ్డు పనులు లక్ష్మీనారాయణ స్వామి టెంపుల్ నుండి సమ్మెట శ్రీనివాస్ గారి ఇంటి వరకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన సీనియర్ నాయకులు సమ్మెట కొమ్మల్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం డి యాకుబ్ పాషా మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఐలబోయిన సమ్మక్క బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పెసరి శివ మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ గోపగాని యాదగిరి మండల మల్లేష్ నూకల శీను సమ్మెట వెంకటయ్య మధుసూదన్ పుల్లూరి శ్రీనివాస్ వాంకుడోత్ బాలు వాంకుడోత్ చందు హరి తదితరులు పాల్గొన్నారు

## ఇల్లు నిర్మించుకునే వారికి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలి

**- పట్టణంలో భారీ ర్యాలీలి**

**- సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా**




మహబూబాబాద్ టౌన్ రిపోర్టర్, మార్చ్ 20,( నిజం న్యూస్) జిల్లాలో ఇసుక సమస్యలు వెంటనే పరిష్కరించాలని,ఇల్లు నిర్మించుకునే ప్రతి ఒక్కరికి ఇసుకను ఉచితంగా సరఫరా చేయాలని, వెల్ఫేర్ బోర్డులో నెలకొన్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని, వెల్ఫేర్ బోర్డు ఆన్లైన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువరం స్థానిక భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. తర్వాత సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారి హాల్యానాయక్కు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అధ్యక్షత వహించారు. ఈ సభలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ఆకుల రాజు, కుంట ఉపేందర్ ,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా గౌరవఅధ్యక్ష, కార్యదర్శులు బాణోత్ శంకర్, తాడబోయిన శ్రీశైలం మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇసుక పాలసీని రూపొందించే క్రమంలో ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తామని ప్రకటన చేసిందని, అలా కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా ఇల్లు నిర్మించుకునే ప్రతి ఒక్కరికి ఇసుకను ఉచితంగా సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. నదులు, ఏరులు, వాగులు,, చెరువులు, కాలువల్లో సహజ సిద్ధంగా దొరికి ఇసుక నేడు ఖరీదైన సరుకుగా మారిందని తెలిపారు. ఇది ఇసుక మాఫియా చేతిలో పడి బాగా ధర పెరిగిందని అన్నారు. అదిరాష్ట్ర ప్రభుత్వం ఇసుక పాలసీ ప్రకటించిన తర్వాత ఇసుక దొరకడం ఇబ్బందిగా మారిందని గతంలో టన్ను వెయ్యి రూపాయలకు దొరికేది నేడు 2000 రూపాయలు పెట్టిన దొరకడం లేదని, దీనితో నిర్మాణ పనులు పూర్తిగా నిలిచిపోయాయని వారు తెలిపారు. కార్మికులు పనులు దొరక్క పస్తులు ఉండాల్సిన పరిస్థితి వస్తుందని వారు తెలిపారు. వెల్ఫేర్ బోర్డు ఆన్లైన్ అప్డేట్ పేరుతో గత 6 నెలల నుండి నిలిపివేశారని దానితో పేర్లు నమోదు చేసుకోవడానికి, రెన్యువల్, క్లెయిమ్ కోసం కార్మికులు ఇబ్బంది పడుతున్నారని కావున వెంటనే బోర్డు ఆన్లైన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. వెల్ఫేర్ బోర్డు సమస్యల పరిష్కారానికి కార్మిక సంఘాల నాయకులతో సలహా మండలి ఏర్పాటు చేయాలని కోరారు. ప్రమాద మరణానికి 10 లక్షలు, సహజ మరణానికి ఐదు లక్షలు, దహన సంస్కారాల ఖర్చు, ప్రసూతి, పెళ్లికానుకలను లక్ష రూపాయలకు పెంచాలని సిఐటియు నాయకులు కోరారు. గత ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించిన విధంగా భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిలను అందజేయాలని కోరారు. అలాగే భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రతి నెల కార్మిక శాఖ అధికారులు, కార్మిక సంఘాల నాయకులతో జాయింట్ మీటింగ్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు గారే కోటేశ్వరరావు, కారపాటి వెంకన్న,ఎల్. శ్రీనివాస్, భూక్యా రాము, భూక్య బిచ్యా, గుణగుంట్ల రాము, సిరిపురం శ్రీశైలం, పసుపులేటి యాదగిరి, ఎస్.కె మౌలానా, జడ శ్రీనివాస్, ముల్క మురళి, పొనుగోటి యాదగిరి, రహీం భాష, దస్తగిరి, కొండయ్య, ఈశ్రి సుధాకర్, తూర్పాటి ప్రసాద్, మార్క సాంబయ్య, తడకమళ్ళ ఐలయ్య సిఐటియు నాయకులు కుమ్మరి కుంట్ల నాగన్న, తోట శ్రీనివాస్, పాలబిందల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెట్రో రైళ్లపై బెట్టింగ్ యాప్‌ల ప్రకటనలు...

కొన్ని మెట్రో రైళ్లపై బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన వాణిజ్య ప్రకటనలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ప్రజలను తప్పుదోవ పట్టించే ఇలాంటి ప్రకటలను వెంటనే తొలగించాలని ఎల్ అండ్ టీ, సంబంధిత అడ్వర్టైజ్‌మెంట్ ఏజెన్సీలను ఆదేశించామని మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. ఈరోజు మెట్రో సేవల అనంతరం ఈ ప్రకటనలను అన్నింటినీ తొలగిస్తామని స్పష్టం చేశారు.తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన అంశం చర్చనీయాంశంగా మారింది. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన నటీనటులకు పోలీసులు నోటీసులు జారీ చేస్తున్నారు. ఇప్పటికే పలువురు యూట్యూబర్లపై కేసులు నమోదయ్యాయి.ఈ క్రమంలో మెట్రో రైళ్లపై బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన ప్రకటనలు ఉండటాన్ని పలువురు నెటిజన్లు ప్రశ్నించారు. దాంతో, మెట్రో రైళ్ల మీద ఉన్న ప్రకటనలపై ఎన్వీఎస్ రెడ్డి స్పందించారు.

## సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలకు కంటికి రెప్పల సాయిబాబా దేవాలయం

ఏటూరునాగారం,మార్చి 20 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఏటూరునాగారం సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు గురువారం రోజున సాయిబాబా దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో శంకర కంటి వైద్యశాల హైదరాబాద్ మరియు రాహుల్ ఐ గేర్ సహకారంతో 150మంది కంటి పరీక్షలు చేసుకోగా, 38 మంది సర్జరీ నిమిత్తం హైదరాబాద్ కు ప్రత్యేక వాహనం లో పంపించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో నాలుగు విడుతలుగా కంటి పరీక్షలు నిర్వహించి 160మందిని సర్జరీ చేయించడం జరిగింది. ప్రస్తుతం 38 మందికి హైదరాబాదులోని శంకర ఐ హాస్పిటల్ కి ప్రత్యేక వాహనంలో పంపించడం జరిగిందని, సబ్ డివిజన్ పరిధిలో ప్రజలు కంటి సమస్యలతో ఇబ్బంది పడొద్దు అనే ఉద్దేశంతోనే ప్రతినెల సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో శంకర ఐ హాస్పిటల్,



రాహుల్ ఐ గేర్ సహకారంతో కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని ప్రతినెల ఒకరోజు కంటి పరీక్ష నిర్వహించి సర్జరీ కి ప్రజలు ఏ ఒక్కరు కూడా ఒక్క రూపాయి చెల్లించకూడదని ఉచితంగానే సర్జరీ చేపిస్తూ, కంటి పరీక్షలు హాజరైన ప్రతి ఒక్కరి కూడా భోజన వసతిని కల్పిస్తున్నామని వారు అన్నారు. కంటి పరీక్షకు వచ్చిన వారందరికీ కొక్కొండ మాధురి రవి దంపతులు అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి వెంకట్రావు, కార్యదర్శి బచ్చు సతీష్, దేవాలయం అర్చకులు భానుప్రకాష్ శర్మ, అటిక సతీష్, శంకర ఐ హాస్పిటల్ హైదరాబాద్ బృందం, పార్వతి, నిరూపమా, దివ్య, జాస్పర్, విజయ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



# పేదవాడికి విద్య అందని ద్రాక్షేనా?

## రూ.4.73 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్



**- గ్రామాలభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది..**
**- లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండ..**
**- 12 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.2,30,000 విలువ గల చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే..**

జయశంకర్ భూపాలపల్లి నిజం చెపుతాం మార్చి 20:భూపాలపల్లి నియోజకవర్గం భూపాలపల్లి మండలంలో వివిధ గ్రామాలలో ఈరోజు గురువారం డీసీసీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి గారితో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. ఆయా గ్రామాలల్లో రూ.4.73 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

**గ్రామాల వారీగా అభివృద్ధి పనుల వివరాలు:**

**- నాగారం గ్రామంలో రూ.15 లక్షలతో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ మరియు యాదవ కమ్యూనిటీ హాల్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు.**
**- గొల్లబుద్దారం గ్రామంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్లు.**
**- దూదేకులపల్లి గ్రామంలో రూ.5 లక్షలతో లక్ష్మీ దేవర ఆలయ కాంపౌండ్ వాల్ పనులు.**
**- ఆముదాలపల్లి గ్రామంలో రూ.5 లక్షలతో కమ్యూనిటీ హాల్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు.**
**- కొంపల్లి గ్రామంలో రూ.5 లక్షలతో సీసీ రోడ్లు.**
**- గుడాడ్ పల్లి గ్రామంలో రూ.10 లక్షలతో రామాలయం దేవాలయం ప్రహరీ గోడ.**
**- గొర్లవీడు గ్రామంలో రూ.250 లక్షలతో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు.**
**- నేరేడుపల్లి గ్రామంలో రూ. 10 లక్షలతో సీసీ రోడ్లు.**
**- మొరంచపల్లి గ్రామంలో రూ.130 లక్షలతో సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు.**
**- ఎస్ఎం కొత్తపల్లి గ్రామంలో రూ.7.5 లక్షలతో సీసీ రోడ్లు.**
**- శ్యాంనగర్ గ్రామంలో రూ.35 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవనం, జీపీ భవనం ప్రహరీ గోడ పనులు.**

**మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనల కార్యక్రమంలో ఉన్న ఎమ్మెల్యే ఆయా గ్రామాల్లోనే మొత్తం 12 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.2,30,000 విలువ గల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.**

పై అన్ని పనులకు శంకుస్థాపనల అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మారుమూల గ్రామాలు, అటవీ గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ప్రజల ప్రతీ అవసరాన్ని తీర్చడమే ద్యేయంగా ముందుకెళ్తున్నామని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందించేలా చూస్తానని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రజా ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిందని తెలిపారు. ఉచిత ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లుగా మహిళలను చేయడం ప్రజా ప్రభుత్వం చేపట్టిన విజయమని అన్నారు. ప్రతీ మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. సదరు గుత్తేదారులు నాణ్యతతో కూడిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీపడే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే అన్నారు.

### - తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ - విద్య, వైద్య రంగాలకు మొండిచేయి!

పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి, బానోత్ దేవేందర్. మహబూబాబాద్ టౌన్ రిపోర్టర్, మార్చి 20,( నిజం న్యూస్).తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద ప్రజల ఆకాంక్షలకు నీరు చల్లే విధంగా ఉందని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ తీవ్రంగా ఖండించారు. ముఖ్యంగా విద్య, వైద్య రంగాలకు తగిన ప్రాధాన్యం కల్పించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మొండిచేయి చూపడం దారుణమన్నారు. నాటి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు, నేటి బడ్జెట్ కేటాయింపులకు పొంతన లేకుండా పోయిందని ఆయన ఆరోపించారు.విద్యారంగాన్ని విస్మరించిన బడ్జెట్ %-% నిధుల కేటాయింపులో తీవ్ర నిర్లక్ష్యం.ఈ బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 7.57% నిధులు మాత్రమే కేటాయించడం విద్యను ప్రోత్సహించాలనే ప్రభుత్వ సంకల్పానికి విరుద్ధమని బానోత్ దేవేందర్ విమర్శించారు. కాంగ్రెస్ తమ మేనిఫెస్టోలో 15% నిధులు కేటాయిస్తామన్న హామీని విస్మరించిందని అన్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్య అని ఘనంగా ప్రచారం చేసిన ప్రభుత్వం, అమలు విషయంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.ప్రభుత్వ విద్యా సంస్థలను బలహీనపరుస్తూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యకు మద్దతుఈ బడ్జెట్ ప్రభుత్వ పాఠశాలలు, విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయడం కన్నా ప్రైవేట్, కార్పొరేట్ విద్య సంస్థలకు బలంగా నిలబడేలా ఉన్నట్లు స్పష్టమవుతోందని బానోత్ దేవేందర్ అన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు ప్రభుత్వ విద్యా సంస్థలపై ఆధారపడాల్సి వస్తే, అవి బలహీనపడేలా నిధుల కేటాయింపు లేకుండా చేయడం ప్రభుత్వం కుట్రపూరితంగా చేసిందని ఆయన ఆరోపించారు.ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలి.రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో వేలాది బోధన, బోధనేతర పోస్టులు ఖాళీగా ఉన్నా, ఈ బడ్జెట్‌లో వాటి భర్తీపై ప్రభుత్వం నోమూసుకోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అని బానోత్ దేవేందర్ మండిపడ్డారు. ప్రతి యూనివర్సిటీకీ కనీసం వెయ్యి కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.లివైద్య రంగానికి కనీస ప్రాధాన్యత లేదు %-% నిధులు పెంచాలి.వైద్యరంగాన్ని కూడా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, స్వచ్ఛంద ఆరోగ్య సంరక్షణ మార్గాన్ని ప్రోత్సహించడమే కాకుండా ప్రభుత్వ ఆసుపత్రులకు సరైన నిధులు కేటాయించకుండా విస్మరించిందని విమర్శించారు. ప్రభుత్వ వైద్య సేవలు బలోపేతం కావాలంటే మినిమం 15% నిధులు కేటాయించాల్సి ఉండగా, చాలా తక్కువ స్థాయిలో నిధులుమంజూరు చేయడం ప్రజావ్యతిరేక నిర్ణయమన్నారు.కొఠారి కమిషన్ సిఫారసులు అమలు చేయాలి %-% 30% నిధులు విద్య, వైద్యానికి కేటాయించాలి.విద్య, వైద్య రంగాలను బలోపేతం చేయాలంటే కొఠారి కమిషన్ సిఫారసులు పాటించాల్సి వుంటుంది. రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 30% నిధులు విద్య, వైద్య రంగాలకు కేటాయించాల్సి ఉన్నప్పటికీ, ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందని ద్రాక్షలుగా మారిపోయాయని బానోత్ దేవేందర్ విమర్శించారు.తక్షణమే బడ్జెట్ సవరణ చేయాలి %-% పిడిఎస్యు డిమాండ్.ఈ తీరును పిడిఎస్యు రాష్ట్ర కార్యవర్గం తీవ్రంగా ఖండిస్తుందని బానోత్ దేవేందర్ స్పష్టం చేశారు. విద్య, వైద్య రంగాలకు తగిన నిధులు కేటాయించేలా తక్షణమే బడ్జెట్‌ను సవరించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, వైద్య



సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని, ప్రతి యూనివర్సిటీకీ కనీసం వెయ్యి కోట్లు కేటాయించాలని, విద్యా రంగానికి కనీసం 20% నిధులు, వైద్య రంగానికి 15% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

**విద్యార్థులకు పిడిఎస్యు పిలుపు...**

ప్రభుత్వం విద్య, వైద్య రంగాలను నిర్లక్ష్యం చేస్తే విద్యార్థులందరూ ఒక్కటై పోరాడాలని పిడిఎస్యు విద్యార్థులకు పిలుపునిచ్చింది. పేద, మధ్య తరగతి విద్యార్థుల భవిష్యత్తును కాపాడటానికి ప్రభుత్వం తక్షణమే నిధుల కేటాయింపు పెంచాలని, లేకపోతే పెద్దఎత్తున పిడిఎస్యు ఉద్యమం తప్పదని బానోత్ దేవేందర్ హెచ్చరించారు. "ప్రభుత్వ బడ్జెట్ విద్య, వైద్య రంగాలను విస్మరించకుండా, సామాన్యులకు న్యాయం చేసేలా మారాలి. లేకపోతే, నిరసనలు తీవ్రరూపం దాల్చుతాయి."

## సీకిల్ సెల్ అనీమియా అవర్నెస్ శిక్షణ శిబిరం నిర్వహించిన జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు.

ఏటూరునాగారం(ములుగు) మార్చి20 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ హైదరాబాద్ ఆదేశాను సారము ములుగులోని రోడ్డు మరియు భవనాల అతిథి గృహ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి శిక్షకుల " సికిల్ సెల్ ఎనీమియా అవేర్నెస్ ట్రైనింగ్ " శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని వచ్చిన ములుగు మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లాల వైద్యాధికారులు ఫార్మసిస్టులు మరియు ల్యాబ్ టెక్నీషియన్ల ఉద్దేశించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు మాట్లాడుతూ, గిరిజనులలో అనువంశికత వల్ల కలిగే సికిల్ సెల్ రక్తహీనత మీద, గ్రామస్థాయిలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి, ప్రజలకు సికిల్ సెల్ వ్యాధి పట్ల చైతన్యవంతులను కావించినప్పుడే 2047 సంవత్సరం నాటికి సికిల్ సెల్ రక్తహీనతను, అంతమొందించవచ్చని డిఎంహెచ్వో పిలుపునిచ్చారు . సికిల్ సెల్ రక్తహీనత వ్యాధి అనువంశికంగా సంక్రమింప చేసే వ్యక్తుల వివాహాల వల్ల కలిగే సంతానం సికిల్ వ్యాధికి గురికాకుండా, ఆ కుటుంబానికి తగిన కుటుంబ నియంత్రణ పద్ధతులను అవలంబించేటట్లు చేసి తద్వారా సికిల్ సెల్ వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. జాతీయ సికిల్ సెల్ రక్తహీనత అవగాహన కార్యక్రమం రాష్ట్ర స్థాయి నుంచి వచ్చిన శిక్షకులు డాక్టర్. గణేష్ డాక్టర్. శ్రవణ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, సికిల్ సెల్ వ్యాధి కలిగిన వ్యక్తులు పుష్కలమైన నీటిని తీసుకోవాలని, ఆరోగ్యవంతమైన







పోషకాహారాన్ని తీసుకోవాలని, రక్త వృద్ధి కొరకు పోలిక్ యాసిడ్ సప్లమెంటరీ టాబ్లెట్లను వాడాలని , దానితోపాటు సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి కలిగిన రోగి తగినంత నిద్రపోవాలని , క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయాలని వివరించారు. దానితోపాటు సికిల్ సెల్ వ్యాధి కలిగిన వ్యక్తులు పొగ త్రాగకూడదు అని ,వైద్యుని సలహాలు మేరకే మందులు వాడలని, తీవ్రమైన వేడి చలిమి ప్రాంతాలకు పోకూడదని తెలిపారు, నిపుణులైన డాక్టర్లచే క్రమమం తప్పకుండా పరీక్షలు చేయించుకొని జీవన ప్రమాణాన్ని పెంపొందించుకోవచ్చని శిక్షకులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ వి బి డి సి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ రణధీర్ జయశంకర్ భూపాలపల్లి జనరల్ మెడిసిన్ నిపుణులు డాక్టర్. పవన్ కుమార్ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్. సురేందర్ జిల్లా సికిల్ సేల్ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రమోద్ డెమో సంపత్ అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు డీడియం ప్రవీణ్ నిఖిల్ డీఈవో కిరణ్ ములుగు జిల్లా మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఫార్మసిస్టులు ల్యాబ్ టెక్నీషియన్లు మొదలగువారు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన మనసుతో పరీక్ష రాయండి, తప్పకుండా మంచి ఫలితాలు సాధిస్తారు


### -భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మార్చి 20: పదవతరగతి వార్షిక పరీక్షలు 21వ తేదీ శుక్రవారం నుండి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, ధైర్యంగా పరీక్షలు వ్రాయాలని సూచించారు. విద్యార్థులు సంవత్సర కాలం పాటు ఉపాధ్యాయుల శిక్షణలో ఎంతో శ్రమించి, పట్టుదలతో ఈ దశకు చేరుకుని పూర్తి స్థాయిలో సన్నదం అయ్యారని తెలిపారు. ప్రశాంతమైన మనసుతో పరీక్షలు రాస్తే తప్పకుండా మంచి ఫలితాలు సాధిస్తారని సూచించారు. విద్యార్థి భవిష్యత్తుకు ఇదొక ముఖ్యమైన అడుగు అని, ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణత సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. పరిక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ నెల 21వ తేది నుండి వచ్చేనెల 4వ తేది వరకు పరీక్షలు జరుగనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 3449 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. విద్యార్థులను ఉదయం 9 గంటల నుండే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని, 9.35 తదుపరి అనుమతి ఉండదని విద్యార్థులు నిర్ణీత సమయం వరకు వేచిఉండకుండా 30 నిముషాలు. ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. విద్యార్థులతో పాటు విధులు నిర్వహించే సిబ్బందికి సైతం సెల్ ఫోన్స్, చేతి వాచీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలతో



పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిలేదని, నిశిత పరిశీలన తదుపరి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని ఆయన స్పష్టం చేశారు.

## పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు..



**- ధైర్యంగా పరీక్షలు రాయండి**
**- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 20 (నిజం చెపుతాం)పరీక్షకు వెళ్లే ముందు హాల్‌టికెట్, పెన్ను, పెన్సిల్, ప్యాడ్, రబ్బర్ ఇతర అవసరమైన వస్తువులు ఉన్నది, లేనిది సరిచూసుకోండి.నిర్ధీత సమయానికి ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోండి .. హాల్‌టికెట్ నంబర్లు చూసుకుని మీ పరీక్ష గది ఎక్కడ ఉందో తెలుసుకోండి. వేసవి కాలం నేపథ్యంలో అందరూ ఉదయం పూటనే టిఫిన్ తిని, వాటర్ బాటిల్‌ను వెంట తీసుకువెళ్లాలి.పరీక్షా కేంద్రంలోకి సెల్‌ఫోన్లు, డిజిటల్ వాచీలను తీసుకెళ్లకూడదు.ఓఎంఆర్ షీట్‌ను, ప్రశ్నాపత్రాలను ముందుగానే సరిచూసుకుని, హాల్ టికెట్ నంబరు వేసిన తర్వాత పరీక్ష రాయండి.రేపటి నుండి పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో ఒక ప్రకటనలో విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.

## ఓటరు జాబితా రూపకల్పన, నవీకరించండి...

### - అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తెలిపారు.

ఏటూరునాగారం(ములుగు) మార్చి20 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:గురువారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు జాబితా పరిశుద్ధత చాలా ముఖ్యమైనదని, అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత అందరిదీ అని ఆయన సూచించారు.గత సంవత్సరం నవంబర్ నుండి ఈ నెల 18వ తేదీ వరకు నూతన ఓటరు నమోదుకు ఫారం 6 ద్వారా 1324 దరఖాస్తు లు రాగా 1172 విచారణ పూర్తి చేశారని, 152 పెండింగ్ ఉన్నాయని తెలిపారు. ఫారం 7 కు 290 రాగా 94 విచారణ జరిగిందని 196 పెండింగ్ ఉన్నట్లు తెలిపారు. చిరునామా మార్పు కు 1295 దరకాస్తులు వచ్చాయని వాటిలో .1061 విచారణ పూర్తి కాగా 234 పెండింగ్ ఉన్నాయన్నారు. కరెక్షన్స్ కొరకు 1257 దరఖాస్తులు వచ్చాయని వాటిలో ఇప్పటి వరకు 916 విచారణ పూర్తి కాగా . 341 పెండింగ్ ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాభితా తయారుకు రిటర్నింగ్ అధికారి ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు బూతు స్థాయి ఎజెంట్లును నియమించి జాభితా అందచేయాలని సూచించారు. ఫారం 7 ద్వారా నోటీస్ జారీ తదుపరి మాత్రమే ఓటు హక్కు తొలగించాలని, సుమోటో గా తొలగించడానికి అవకాశం లేదని తెలిపారు. అర్హులైన ఓటర్లను జాబితాలో చేర్చడం, రెండు ఓట్లున్న ఓటర్లను తొలగించే ప్రక్రియలో రాజకీయ పార్టీలు తమ కార్యకర్తల ద్వారా సరైన ఓటరు వివరాలను అందించేందుకు ముందుకు రావాలని, ఈ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా సహకరించాలని ఆయన సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు కాబట్టి, ప్రతి అర్హుడు ఓటు




హక్కునువినియోగించుకునేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, తహశీల్దార్ విజయ భాస్కర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సలీమ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులు ఉదయం 8:30 గంటలలోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 20 (నిజం చెపుతాం)మార్చి 21 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో గురువారం హైదరాబాద్ నుంచి విద్యా శాఖ కార్యదర్శి యోగిత రానా అన్ని జిల్లాల కలెక్టర్లతో పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ రెవిన్యూ జీ వెంకటేశ్వర్లు తో కలిసి హాజరయ్యారు.కలెక్టర్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఉదయం 8:30 గంటలలోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని కలెక్టర్ సూచించారు. పరీక్షకు వచ్చే విద్యార్థులు తప్పనిసరిగా హాల్ టికెట్ వెంట తెచ్చుకోవాలని, స్మార్ట్ వాచెస్ మొబైల్ ఫోన్స్ వంటివి తీసుకురావద్దని సూచించారు. అదేవిధంగా, పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు సహా అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మొత్తం 6,853 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు, ఇందుకోసం మొత్తం 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, సి సెక్షన్ సూపరిండెంట్ కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసులది కీలక పాత్ర





**- పోలీసులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 20 (నిజం చెపుతాం)గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్స్ మలక్పేట, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో పోలీసులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో పాటు వనపర్తి శాసనసభ్యులు తూడి మెగా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వీరితోపాటు రాష్ట్ర బాలల సంరక్షణ కమిటీ సభ్యురాలు అపర్ణ, ఐఎంఏ అధ్యక్షులు బాబు, యశోద ఆసుపత్రి జనరల్ సర్జన్ శ్రావ్య సింధు తదితరులు వేదికపై హాజరయ్యారు.కలెక్టర్ మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసులది కీలక పాత్ర అని, కాబట్టి పోలీసులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి లేదా కనీసం సంవత్సరానికి ఒకసారి అయినా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, తద్వారా మనకి ఏవైనా రోగాలు వచ్చే అవకాశం ఉంటే ముందుగానే తెలుసుకొని జాగ్రత్త చర్యలు తీసుకోగలుగుతామని చెప్పారు.జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ తరఫున ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నామని అందులో భాగంగా మిషన్ మధుమేహ, టీబీ వంటి కార్యక్రమాలతో ప్రజలందరికీ పరీక్షలు చేసి వాటిపై ముందస్తుగా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ మెడికల్ క్యాంపు ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతలు కాపాడడం కోసం పోలీసులు 24 గంటలు అందుబాటులో ఉండి శ్రమిస్తారని, వారికి ఆరోగ్యం కూడా ఎంతో ప్రధానమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ కూడా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి విద్యా వైద్యంపై ప్రధాన దృష్టి సారించారని కొనియాడారు. అడిగిన వెంటనే వైద్య రంగానికి అన్ని విధాలుగా సహకారం అందిస్తున్నారని చెప్పారు. వనపర్తి జీజీహెచ్ కు, ఎం సి హెచ్ కు ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వనపర్తి నియోజకవర్గం లోని పెబ్బేరు కు 30 పడకల ఆసుపత్రి, వనపర్తి లో 500 పడకల ఆసుపత్రి నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలను అమలు పరచడంలో పోలీసులు కీలకంగా వ్యవహరిస్తున్నారని, పోలీసులు ఐరన్ హ్యాండ్ ఆఫ్ ద స్టేట్ అని పేర్కొన్నారు. పోలీసులకు ఆరోగ్యం అనేది చాలా ముఖ్యమని, కాబట్టి ప్రతి ఒక్కరూ ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైద్య పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ క్యాంపులో పరీక్షలు చేయించుకున్న తర్వాత పోలీసులకి ఏమైనా సమస్యలు నిర్ధారణ అయితే ట్రీట్మెంట్ కూడా ఇవ్వడం జరుగుతుందని ఇందుకు సహకరిస్తున్న వైద్య శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ కూడా జిల్లాలో పోలీసు శాఖ బలోపేతానికి ఎంతో సహకారం అందిస్తున్నారని కొనియాడారు. ఏఆర్ విభాగానికి సంబంధించిన హెడ్ క్వార్టర్ నిర్మాణానికి అడిగిన వెంటనే రూ. 10 లక్షలు మంజూరు చేశారని, అదేవిధంగా డిఎస్పి భవనానికి కూడా సహకారం అందించారని తెలిపారు. జిల్లాలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి కూడా కలెక్టర్, ఎమ్మెల్యే సహకరిస్తున్నారని చెప్పారు. అందరం కలిసికట్టుగా పని చేస్తే ఏదైనా సాధించగలమని ఎస్పీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభికి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేగారెడ్డికి పోలీసు శాఖ తరఫున శాలువా కప్పి సన్మానం చేశారు. వారితోపాటు రాష్ట్ర బాలల సంరక్షణ కమిటీ సభ్యురాలు అపర్ణ, ఐఎంఈ అధ్యక్షుడు బాబు, డాక్టర్ ఇంద్రనిల్, యశోద ఆసుపత్రి జనరల్ సర్జన్ ని కూడా సన్మానించారు.కార్యక్రమంలో డిఎస్పీ వెంకటేశ్వర్లు, ఏ ఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, ఉమామహేశ్వర్, సీఐలు, ఎస్సైలు, ఇతర పోలీసు శాఖ సిబ్బంది, వైద్యులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చావా సినిమా ఉచిత ప్రదర్శన ఏర్పాటు చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 20 (నిజం చెపుతాం)హిందూ హృదయ సామ్రాట్ మరాఠా పోరాటయోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు చత్రపతి శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కించిన దేశభక్తి మూవీ చావా సినిమాను బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ నేడు జిల్లా కేంద్రంలోని శ్రీనివాస థియేటర్ లో ఉదయం ప్రదర్శనను సరస్వతి శిశు మందిర్ విద్యార్థులకు మరియు జాతీయ భావాలు గల యువకులకు ఉచితంగా సినిమా ప్రదర్శనను ఏర్పాటు చేయించి విద్యార్థులతో పాటు సినిమాను వీక్షించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం తరువాత అత్యధిక కాలం దేశాన్ని పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాలు చత్రపతి శివాజీ మహారాణ ప్రతాప్ శంబాజీ మహారాజ్ లాంటి పోరాటయోధుల చరిత్రలను వక్రీకరించి ముస్లింలు మొగలుల పాలనను చరిత్ర పాఠాలలో చేర్పించి హైందవ పోరాటయోధుల చరిత్రను మరుగున పడేయడం జరిగిందని చత్రపతి శివాజీ మహారాజ్ తనయుడు శంబాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన చిత్రం నేటి యువతీ యువకులలో జాతీయ భావం పెంపొందించే విధంగా అద్భుతంగా సినిమా తీయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం చావా మూవీని అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలకు ఉచిత ప్రదర్శన ఏర్పాటు చేయించి తద్వారా దేశభక్తి భావాన్ని పెంపొందించే విధంగా ఆలోచించాలని డిమాండ్ చేశారు.సినిమా వీక్షించిన వారిలో ఓబీసీ మోర్చా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీశైలం మహిళా మోర్చా రాష్ట్ర సహకోశాధికారి జ్యోతి రమణ ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, యువమోర్చా అధ్యక్షుడు ఎద్దుల రాజు మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ నవీన్ చారి ఉందే కోటి అంజి ఎల్ల స్వామి దుప్పల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# లా అండ్ ఆర్డర్ అమలులో వనపర్తి జిల్లా ముందుండాలి

**- ఆరోగ్యవంతమైన పోలీసు వ్యవస్థ ఎంతో అవసరం**

**- వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 20 (నిజం చెపుతాం)లా అండ్ ఆర్డర్ అమలులో వనపర్తి జిల్లా ముందుండాలని, ఆరోగ్య మంత్రమైన పోలీస్ వ్యవస్థ ఏర్పాటుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గురువారం వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లాపోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ఆయన కలెక్టర్, ఎస్పీలతో కలిసి ప్రారంభించారు.ఆ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరు, వారి కుటుంబ సభ్యులు ఆరోగ్యవంతంగా ఉండాలని కోరుకుంటూ ఈ మెఘ వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన జిల్లా పోలీస్ శాఖను ఆయన అభినందించారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం, పోలీసు వైద్య సదుపాయాలపై, ప్రజా వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించారని అందుకు అనుగుణంగానే వనపర్తి జిల్లాకు 502 బెడ్డెడ్ హాస్పిటల్ ను మంజూరు చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వనపర్తి జిల్లా ఆస్పత్రిలో అందించే వైద్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించామని కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో అన్ని రకాల సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, ఎస్పీ రావుల గిరిధర్, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గత పది సంవత్సరాలలో వ్యవస్థ మొత్తం ధ్వంసం చేశారు...

**- మీకందరికీ న్యాయం చేసే బాధ్యత నాదే**


**- వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 20 (నిజం చెపుతాం)ప్రభుత్వ పథకాలాన్ని ప్రజలందరికీ చేరేలాగా చర్యలు తీసుకోవాలి.గ్రామ కార్యదర్శి ఎంపిడిఓపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే.గత పది సంవత్సరాలలో గ్రామాలను ధ్వంసం చేశారని ఏదుల రిజర్వాయర్ నిర్మాణంలో భూములు, ఇండ్లు కోల్పోయిన కొంకలపల్లి బండరాయిపాకుల నిర్వాసితులకు తాను అండగా ఉండి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.రేవల్లి మండలంలోని బండరాయిపాకుల గ్రామంలో ఐమాక్స్ లైట్ల ప్రారంభోత్సవం మరియు హాస్పిటల్ భూమి పూజ కార్యక్రమంలో గురువారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని మాట్లాడారు.అనంతరం రేవల్లి మండలంలోని కొంకలపల్లి గ్రామంలో ఇండ్ల స్థలాల పట్టా పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.కొంకలపల్లి ఆర్ అండ్ ఆర్ ఇల్లు నిర్మించుకున్న 331 లబ్ధిదారులకు ఇండ్ల స్థలాల పంపిణీ చేస్తున్నామని ఇంకా 23 పెండింగ్లో ఉన్నాయన్నారు.గతంలో ఆర్ అండ్ ఆర్ కమిటీలో బయట వ్యక్తులు ఉండేవారని వారిని మార్చి మీ ఇంటి సభ్యులనే కమిటీ మెంబర్లుగా ఉంచామని తెలిపారు.గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో చేయలేని పనులు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే దాదాపు కోటి లక్షల రూపాయలు స్థలమెచ్చిన ప్రజలకు వేశామని తెలిపారు.ఇవే కాకుండా నూతన గ్రామాలలో రోడ్స్ విద్యుత్ పనులు అన్ని ఒక్కొక్కటిగా చేస్తున్నామని తెలిపారు.అధికారంలోకి వచ్చిన అనాతి కాలంలోనే రేవల్లి మండలానికి రోడ్ల నిర్మాణం కోసం 14 కోట్ల నిధులు మంజూరు చేశామని వీటితోపాటు రేవెల్లి ఏదుల రోడ్డు మరియు తీగలపల్లి నాగపూర్ రోడ్డు రేవెల్లి ఏదుల రోడ్డు మరియు తీగలపల్లి నాగపూర్ రోడ్డు 31 కోట్లు టెండర్లు కూడా వేసామని తెలిపారు.వచ్చే నెలలో రేవెల్లి మండలానికి తహసిల్దార్ కార్యాలయం నిర్మాణం మొదలు పెడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిచే ప్రారంభిస్తామని తెలిపారు.గత పదేళ్లలో గ్రామీణ వ్యవస్థను వ్యవస్థను పాలకులు ధ్వంసం చేశారని ఒక్కొక్కటిగా ఇప్పుడు సరి చేస్తున్నామని మీకు న్యాయం చేసే బాధ్యత మీ బిడ్డ ఎమ్మెల్యే దే అని అన్నారు.ఇవే కాకుండా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్ సరపర, 500 రూపాయలకే సిలిండర్, అమ్మ ఆదర్శ పాఠశాలలను మహిళలకు 100 ఆర్టీసీ బస్సులు సోలార్ ప్లాంట్స్ వంటి వాటితో ఉపాధి కల్పిస్తున్నామని అన్నారు.ప్రభుత్వ పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే రేపు మీ గ్రామానికే ఎంపీడీవో వస్తారని మీ సమస్యలను పరిష్కరిస్తారని ఏవైనా సమస్యలుంటే 15 20 రోజుల్లో పరిష్కరిస్తారని కొంకలపల్లి గ్రామస్తులకు తెలిపారు.ఎవరి మాటలు నమ్మవద్దని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని మీ అందరి ఆశీర్వాదం మాకు ఎల్లవేళలా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీందర్ రెడ్డి, ఎమ్మార్వో లక్ష్మీదేవి, ఎంపీడీవో విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండల ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 22 నుండి 25 వరకు కాలభైరవ స్వామి హెూమాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 20 (నిజం చెబుతాం)ఉప్పల్ బాగయత్ లో స్వయంభుగా వెలసిన కాలభైరవ స్వామి ఆలయంలో ప్రత్యేక కాలభైరవ స్వామి హెూమాలు నిర్వహిస్తామని ఆలయ పూజారి రామకృష్ణ పంతులు కన్నయ్య పంతులు తెలిపారు, కాలభైరవ మూలమంత్ర అవహనం తోట బాలకృష్ణ ఉషారాణి పంతుల ఆధ్వర్యంలో కాలభైరవయోగిని ఘనత సమేత కాలభైరవ మూల మంత్ర ఆవహనము యోగినీలకు ప్రత్యేక పూజలు హారతులు నిర్వహించబడును మధ్యాహ్నము ప్రసాద వితరణ ఆలయ ప్రాంగణంలో జరుగును, ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీర్వాదాలు అందుకుని మనుస్సు లో ఉన్న కోరికలు కాని పనులను స్వామివారికి మొక్కుకున్నచో ఈ హెూమల ద్వారా నెరవేరుతాయని అన్నారు ఈనెల 29వ తేదీన అమావాస్య సందర్భంగా అమావాస్యకు జరిగినట్లుగానే పూజలు జరుగుతాయని భక్తులు గమనించి హెూమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ తెలియజేశారు

# తూకం వేసే ఎలక్ట్రానిక్, మిషన్లను సంవత్సరానికి ఒకసారి తనిఖీ చేసి స్టాంపింగ్ తప్పనిసరి

**- మామిడి భీమ్ రెడ్డి, సీసీఐ తెలంగాణా ప్రెసిడెంట్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 20 (నిజం చెపుతాం)జార ండ్ లోని రాంచీలో కేంద్ర ప్రభుత్వ లీగల్ మెట్రాలజీ కేంద్ర డైరెక్టర్ డాక్టర్ రాజేశ్వర్ కుమార్ ఏర్పాటుచేసిన రెండు రోజుల వర్క్ షాపులో వివిధ రాష్ట్రాల వినియోగదారుల ప్రతినిధుల సమావేశంలో సి. సి. ఐ జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ చదలవాడ హరిబాబు ప్రసంగిస్తూ ప్రస్తుతము రెండు సంవత్సరములకు ఒకసారి అధికారులు స్టాంపింగ్ చేస్తున్న రని దీనివలన వినియోగదారులు నష్టపోతున్నారన్నారు. బంగారు ఆభరణాల ఖరీదులో వ్యాపారులు క్యారెట్ రూపంలో బంగారం నాణ్యతను బిల్లులో రాయాలని అది మెజరింగ్ రూపంలో అంకెలుగా చెప్పబడుతున్నందున లీగల్ మెట్రాలజీ యాడ్ రూలు 9(5) అనుసరించి చర్యలు తీసుకునే అధికారము లీగల్ మెట్రాలజీ శాఖకు ఉండాలని, అలాగే రాష్ట్ర, జిల్లా తూనికలు, కొలతలు శాఖ అధికారులు తరచూ కొత్తగా వచ్చిన జీవోలు ఎప్పటికప్పుడు వినియోగదారుల సంఘాల ప్రతినిధులతో నిర్వహించే కార్యాచరణ రూపొందించాలని తెలంగాణ రాష్ట్ర సిసిఐ అధ్యక్షులు మామిడి భీమ్ రెడ్డి అన్నారు.

# "పిచ్చుకల దినోత్సవం" సందర్భంగా వరి కుచ్చులు అల్లిన మహిళలు



**- డ్వాక్రా గ్రూపు నుండి స్వయం ఉపాధి ఉందన్న మహిళలు**

నిర్మల్ డివిజన్ ప్రతినిధి, మార్చి 20,(నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా కేంద్రంలో డ్వాక్రా గ్రూపు నుండి మహిళలు ఉపాధి అవకాశం పొందుతున్నట్లు నిర్మల్ ఏపిఎం అడ్డిగ బోస్ తెలిపారు. వారు మాట్లాడుతూ డ్వాక్రా గ్రూప్ మహిళలకు అనేక రకాల స్వయం ఉపాధి అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. పిచ్చుకల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మల్ రూరల్ అనంతపేట గ్రామానికి చెందిన సాయిరాం గ్రూపు సంఘం మహిళలు పిచ్చుకల దినోత్సవం సందర్భంగా వరి కుచ్చులు అల్లి స్వయం ఉపాధి పొందుతున్నారని ఆయన తెలిపారు. వీటినీ పొలం నాటు మడి నుండి సేకరించి అల్లడం జరుగుతుందని మహిళలు తెలిపారు. మరియు దీనివల్ల వివిధ వ్యాపారస్తులు గాని, ఆకర్షణీలు తమ ఇంటి ఆవరణలో పైన పెట్టుకుంటే పిచ్చుకలకు ఆహారం దొరుకుతుందని, వీటి ధర ఒక వరికుచ్చుకు 500 రూపాయల వరకు మార్కెట్లో పలుకుతుందని వారు తెలిపారు. దీని ద్వారా మహిళలకు ఎంతో స్వయం ఉపాధి కలుగుతుందని వారు సంతోషం వ్యక్తం చేసి, వరి కుచ్చులు అల్లిన మహిళలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు నేరెళ్ల ఉమా, సీసీ సంతోష్, వి ఏ బొడిగే పోశెట్టి, పాల్గొన్నారు. మరియు సాయిరాం గ్రూపు సభ్యులు బొడిగె వినీత, కందుల సుమలత, కందుల పూజ, బొడిగె లావణ్య, సింధుజ, లావణ్య లను ఏపిఎం అడ్డిగ బోస్ అభినందించడం జరిగింది.

# అఖండ హరీనామ సప్త ముగింపు కార్యక్రమాం పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 20 (నిజం చెప్పుతాం)ఈ రోజు ఇచ్చోడ మండలంలోని జున్నీ గ్రామంలో గత వారంరోజుల నుండి నిర్వహిస్తున్న అఖండ హరీ నామసప్త ముగింపు కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ప్రజలు భక్తి శ్రద్ధలతో మెలగడం వల్ల సమాజంలో ప్రశాంత వాతావరణం ఏర్పడ్డది అని అన్నారు అనంతరం గ్రామంలో మంజూరైన నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు వీరితో పాటు వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# చనిగేలా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చి 20 (నిజం చెప్పుతాం)ఈ రోజు బోథ్ మండల కేంద్రంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో బోథ్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ చెనిగేలా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేయాలి అదేవిధంగా చెనిగేల కొనుగోలులో ఎకరాకు 6.29 క్వింటలులే కాకుండా ఎకరాకు 12 క్వింటాలు కొనుగోలు చేయాలి అని అన్నారు అదేవిధంగా రైతులు కూడా దళారులకు నమ్మి మోసపోకుండా రైతులు తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రలోనే అమ్మలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యురాలు డా. సంధ్యారాణి,మండల కన్వీనర్ నారాయణ రెడ్డి,మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి,మాజీ మర్కెట్ కమిటి చైర్మన్ రుక్మాన్ సింగ్,బోథ్ సర్పంచ్ సురేందర్ యాదవ్, రైతు బంధు సమితి అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాస్,జడ్పీ కొయాప్షన్ మెంబెర్ తహేర్ బిన్ సలాం, మాజీ ఎంపీపీ రాథోడ్ సజాన్,పిఎసిఎస్ ఛైర్మెన్ మందుల రమేష్,మాజీ పిఎసిఎస్ ఛైర్మెన్ నానక్ సింగ్,వివిధ గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు అభిమానులు వ్యవసాయ శాఖ అధికారులు,బోథ్ మార్కెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

**- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ కలెక్టరేట్ మార్చి 20( నిజం చెబుదాం ప్రతినిధి)మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మార్చి 8 మహిళా దినోత్సవం పురస్కరించుకొని, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన కలెక్టర్, అధికారులకు సమాఖ్య సభ్యులు పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. కలెక్టర్, అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు నేడు తమ స్వయంకృషితో అన్ని రంగాలలో రాణించగలుగుతున్నారని తెలిపారు. నిర్మల్ జిల్లా స్వయం సహాయక సంఘాలకు జాతీయస్థాయిలో అనేక అవార్డులు లభించాయని, ఇది ఎంతో గర్వకారణమైన విషయమని తెలిపారు. జిల్లా పేరును జాతీయస్థాయిలో నిలబెట్టినందుకుగాను డిఆర్డిఓ విజయలక్ష్మి, మహిళా సంఘాలకు అభినందనలు తెలియజేశారు. ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతూ, భవిష్యత్తులో స్వయం సహాయక సంఘాలు మరిన్ని అవార్డులు, ప్రోత్సాహకాలు సాధించాలని ఆకాంక్షించారు. నిర్మల్ జిల్లాకు మహిళా సంఘాలే బ్రాండ్ అంబాసిడర్లని కొనియాడారు. నిర్మల్ కొయ్య బొమ్మలను భావితరాలకు అందించుటకై కొయ్య బొమ్మల తయారీలో వినియోగించే పొనికి కర్రలను ఉత్పత్తి చేయడానికి సమాఖ్య ఆధ్వర్యంలో పొనికి వనాలు పెంచడం గొప్ప విషయం అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకుగాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారితకు ఎన్నో రకాల పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాయని తెలిపారు. పథకాలన్నింటినీ మహిళలు సద్వినియోగపరుచుకొని వ్యాపారం, స్వయం ఉపాధి ఏర్పరచుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. జిల్లా స్వయం సంఘాలు బ్యాంకు లింకేజీ, రుణ వితరణ, తదితర అంశాలలో అగ్రగామిగా ఉందన్నారు. మితిమీరిన ఎరువులు వాడి పంట ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం ద్వారా నేడు ఎన్నో రకాల వ్యాధులకు గురవుతున్నామని తెలిపారు. సాంప్రదాయ పంటలు, సాంప్రదాయ ఆహారపు అలవాట్ల వైపు మళ్లే విధంగా మహిళా సమాఖ్య సంఘాలు అడుగులు వేయాలన్నారు. దీనికోసమే జిల్లాలో ప్రత్యేకంగా నాణ్యమైన విత్తనాలను సేకరించి, పరీక్షలు జరిపి మండలాల వారిగా మహిళా సంఘాలకు విత్తనాలను అందజేసి విత్తన నిధులను ఏర్పాటు



చేస్తున్నామన్నారు. విత్తన నిధికి సంబంధించి పోస్టర్ ను కలెక్టర్, అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. మహిళల తో కలిసి కేక్ ను కోసి మహిళలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా మహిళా సమాఖ్య సంఘం అధ్యక్షురాలు గంగామణి, మహిళ సమాఖ్య సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షల అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మద్దు దశలవారీగా ప్రభుత్వ పథకాలు అమలు ...

**- ఆదివాసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చి 20 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పథకాల పట్ల ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని ఎట్టి పరిస్థితుల్లోనూ పథకాల హామీలను అర్హతలను బట్టి అమలు కావడం ఖాయమని అధివాసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్ గురువారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ -బిజెపి పార్టీ దొందు దొందుగా కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాల పట్ల ప్రజలను వక్కతు పలుకుతూ లేనిపోని అపోహలను సృష్టిస్తూ కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే వ్యాఖ్యలు చేయడం పట్ల ప్రజలు అప్రమంతంగా ఉంటూనే వారిని గమనించాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలయ్యే పథకాలన్నీ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు కావాలనే ప్రతిపక్షులు అనవసరంగా రాద్ధాంతలను సృష్టిస్తూ కాంగ్రెస్ పార్టీ పైన పని కట్టుకొని వారు ఆసత్య ప్రచారాలను చేయడం దిగజారుడు రాజకీయాలకు నీచంగా పాల్పడుతున్నారని మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత నీరు పేదలైన వర్గాలకు ప్రభుత్వ పథకాలను అందించడం అది ప్రభుత్వ బాధ్యతనని అన్నారు తెలంగాణ రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరయంగా కృషి చేయడం అభినందనీయమని అన్నారు ఖానాపూర్ వెడ్మ భోజ్జు పటేల్ నియోజకవర్గ వ్యాప్తంగా వెనుకబడిన గిరిజన ఆదివాసి మండలల నే అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని అభినందించారు అట్టడుగునున్న ప్రజలకు ప్రభుత్వ పథకాలను వర్తింప చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన కర్తవ్యమ్ అన్నారు



ఆత్రం రాజేశ్వర్ ఆత్రం వసంతరావు ఊర్వేత ఆనందరావు జాదవ్ రోహిదాస్ తదితరులు పాల్గొన్నారు

# పోస్ట్ ఆఫీస్ ద్వారా కొత్త ప్రమాద బీమా పాలసీలు

**- రూ 549 పాలసీతో 10 లక్షలు నామినికి**

**- రూ 749 పాలసీతో 15 లక్షలు నామినికి**

**- నిర్మల్ జిల్లా సీనియర్ మేనేజర్ సిరిసిల్ల కళ్యాణ్.**

నిర్మల్ డివిజన్ ప్రతినిధి, మార్చి 20 (నిజం చెపుతాం)భారతీయ తపాల శాఖ తాజాగా అతి తక్కువ ప్రీమియం తో జీవిత ప్రమాద బీమా పాలసీలను ప్రకటించి ముందుకు తీసుకువచ్చింది. రోజుకు కేవలం 1.50 నుంచి 2 రూపాయలు చెల్లించి పది నుండి 15 లక్షల ప్రమాద బీమా పొందే అద్భుత అవకాశాన్ని కల్పించింది. ఏడాదికి 549, మరియు 749, రూపాయలు మాత్రమే చెల్లించాలి అంతే, ప్రమాద బీమా 10 లక్షల నుండి 15 లక్షల వరకు అందుతాయి అని నిర్మల్ జిల్లా ఐపిపిబి సీనియర్ మేనేజర్ సిరిసిల్ల కళ్యాణ్ తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ 65 సంవత్సరాల లోపు ఉన్నవారు అర్హులని వారు వినియోగించుకోవాలని సూచించారు.అదేవిధంగా నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా మండల లోని రాచాపూర్, మునిపెల్లి గ్రామాలలో క్యాంపులో నిర్వహించడం జరిగింది.ఈ ప్రమాద బీమా రూపాయలను నామినీకి అందజేయడం జరుగుతుందని వివరించారు. ఒక సంవత్సరం కాలంలోనే ఒక్క కోటి వరకు క్లైమ్ చేసి చెక్కులు అందజేయడం జరిగిందని తెలిపారు. మరియు శాశ్వత లేదా పాక్షిక వైకల్యం కలిగిన 10, 15 లక్షల బీమా వర్తిస్తుంది. ఆసుపత్రిలో చేరితే లక్ష రూపాయల వరకు ఇస్తారు. ఇక పాలసీ దారుడు మరణిస్తే 21 ఏళ్ల లోపు ఇద్దరు పిల్లలకు చదువు కోసం మరో లక్ష రూపాయలు చెల్లిస్తారు. పెళ్లి ఖర్చులుంటే మరో లక్ష అందిస్తారు. టాటా, ఏఐజి, నివబుపా, స్టార్ హెల్త్ భాగస్వామ్యంతో పోస్ట్ ఆఫీస్ కొన్ని ప్రమాద భీమలను అందిస్తుంది. వీటిని దేశంలో ఏ పోస్ట్ ఆఫీస్ లో అయినా తీసుకోవచ్చు. పాలసీదారుని వయసు 18 నుండి 65 యేండ్లు ఉండాలని మరియు ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ లో అకౌంట్ ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శైలజ పోస్ట్ ఆఫీస్ సిబ్బంది రిలేషన్ షిప్ ఎగ్జిక్యూటివ్ పవన్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కోటేష్, బిజినెస్ కరస్పాండెంట్ ఇర్ల ముత్యం, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి...

**- శనిగారపు రజినీకాంత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 20(నిజం చెప్పుతం)విద్య రంగాన్ని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల్లో విద్యాశాఖ మంత్రి లేకుండానే విద్యకు బడ్జెట్ కేటాయెంచడం హేయమైన చర్యరాష్ట్ర బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి 30% నిధులను కేటాయించాలితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి తక్కువ ప్రాధాన్యత ఇస్తూ కేటాయించిన బడ్జెట్ ను నిరసిస్తూ ఈరోజు ఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగారపు రజినీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పూర్తిగా విద్యారంగాన్ని విస్మరిస్తున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో కనిపిస్తుంది. రోజురోజుకు విద్యారంగం పూర్తిగా సమస్యలతో సతమతమవుతున్న కానీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా ఈ బడ్జెట్ పెట్టడం జరిగింది. రాష్ట్ర బడ్జెట్లో కేవలం విద్యారంగానికి కేటాయించింది 23108 కోట్లు మాత్రమే కేటాయించారు, ఇప్పటికే పెండింగ్లో దాదాపు 8,000 కోట్లకు పైగా స్కాలర్షిప్ల రియంబర్స్మెంట్లు విద్యార్థులకు రావాల్సి ఉంది. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా కనిపిస్తుంది గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ రోజురోజుకు పెరిగిపోయి




చాలామంది విద్యార్థులు అస్తవ్యస్తకు గురై చనిపోతున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో చాలా ఘటనలు చూసాం. అదేవిధంగా సంక్షేమ హాస్టళ్లు అద్దె భవనాలలో కొనసాగుతూ అరకుల వసతులతో కనీస మూత్రశాలలు మరుగుదొడ్లు సరిగా లేని పరిస్థితి ఉంది. పాఠశాలల్లో, జూనియర్ కళాశాలలో సరియైన అధ్యాపకులు, ప్రయోగ శాలలు లేని పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉంది. వీటన్నిటిని పట్టించుకోకుండా విద్యారంగాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుప్పట్లో పెట్టుకొని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్న పరిస్థితి కనిపిస్తుంది. అదేవిధంగా కరీంనగర్ జిల్లాలో చదువుకొని ఈరోజు బీసీ సంక్షేమ మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ గారు అసెంబ్లీ సమావేశాల్లో కనీసం సంక్షేమ హాస్టళ్లపైన మాట్లాడిన పరిస్థితి లేదు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్ లు అన్ని అద్దె భవనాల్లో కొనసాగుతున్నా కానీ ఈరోజు సంక్షేమ మంత్రి పట్టించుకున్న పరిస్థితి లేదు. అదేవిధంగా అసెంబ్లీ సమావేశంలో ఉన్న ఎమ్మెల్యేలు మంత్రులు కనీసం విద్యార్థుల సమస్యల పైన మాట్లాడిన పరిస్థితి కనబడలేదు. కావున ఇప్పటికైనా రాష్ట్ర బడ్జెట్ సవరించి విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేయడం జరుగుతుంది లేనియెడల రానున్న రోజుల్లో ఎమ్మెల్యేల, మంత్రుల కార్యాలయాలు, సెక్రటేయట్ ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దిగంబర జిల్లా నాయకులు రాహుల్ కార్తీక్ వినయ్ రవి కుమార్ చౌదరి తదిత పాల్గొన్నారు....

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 20 (నిజం చెపుతాం)కుబీర్ మండల్ ఈరోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేయడం జరిగింది 24 శాతం ఉన్న బీసీలను 42 శాతం చేసినందుకు ముధోల్ తాలూకా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు బి నారాయణరావు పటేల్ ఆదేశా అనుసారం ఈ కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కుబీర్ మండల్ అధ్యక్షులు బషీర్ సీనియర్ నాయకులు బంక బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను గుర్తు చేసిచ్చారు ఈ కార్యక్రమంలో కుబీర్ మండల అధ్యక్షులు బషీర్ సీనియర్ నాయకులు బంక బాబు మహిళా అధ్యక్షురాలు నికిత శ్రీనివాస్ గారు కుబీర్ మండల్ జనరల్ సెక్రెటరీ పి శివాజీ జే గంగరాజు ది విలాస్ బి మల్లయ్య కే సుదర్శన్ బి నారాయణ జాదవ్ గణపత్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు

# వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న జిల్లా ఎస్పీ దంపతులు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 20 (నిజం చెపుతాం)గురువారం ఆరోగ్యంగా ఉండడానికి ప్రతిఒక్కరు క్రమంతప్పకుండా సమయం దొరికినప్పుడల్లా వాకింగ్,రన్నింగ్,యోగ చేయాలి.40 సంవత్సరాల పైబడిన వారు 6 నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలి.పోలీసులు ఆరోగ్యంగా ఉంటేనే విధులు సమర్ధవంతంగా నిర్వహించగలుగుతారు.వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న జిల్లా ఎస్పీ దంపతులు.గురువారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్ మలక్ పేట్ హైదరాబాద్ జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఐఏఎస్,వనపర్తి ఎమ్మెల్యే, తూడిమేగారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్,. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు శ్రీమతి అపర్ణ గార్లతో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ వైద్య శిబిరంలో జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపిఎస్ వారి సతీమణి శ్రీమతి అపర్ణ




స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసుఅధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నోరకాలఅనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోగ్యంపై అవగాహన ఎంతో ముఖ్యమని,



సిబ్బంది యొక్క కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు దినచర్య, జీవన విధానం మిగతావారితో పూర్తి భిన్నంగా ఉంటుందని, ఇందుకుగానూ మన ఆరోగ్య పరిరక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకొనక తప్పదని అన్నారు

# బాధిత కుటుంబానికి ఎల్ఓసీ చెక్కు అందజేసిన డీసీసీ అధ్యక్షులు



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చి 20 (నిజం చెప్పుతాం)మామడ మండలం పొనకల్ గ్రామానికి చెందిన గడ్చుంద నర్సయ్య అనే వ్యతి ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు .ఆపరేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 1,50,000 ఎల్ఓసీ చెక్కును బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు గారు గురువారం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. చెక్కు అందజేసేందుకు కృషిచేసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీహరి రావుకి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగు లింగన్న కాలగిరిగంగారెడ్డి,కట్కం సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి ఒలంపియాడ్ పరీక్షలలో విజయ విద్యార్థుల ప్రభంజనం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 20 (నిజం చెపుతాం)శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి వివిధ ఒలంపియాడ్ పరీక్షలలో స్థానిక విజయ హై స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ ఒలంపియాడ్ పరీక్షలలో 4 గురు విద్యార్థులు మనోజ్ఞ 9వ తరగతి, హిమజ 8వ తరగతి, సాయి శ్రేష్ఠ 8వ తరగతి, సాక్షి యాదవ్ 7వ తరగతి విద్యార్థులు స్టేట్ టాపర్ అవార్డులను మరియు 9 మంది విద్యార్థులు జిల్లా టాపర్లుగా, 18 మంది విద్యార్థులు డిస్టిక్ కన్సోలేషన్ అవార్డులను సాధించారు. హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగిన అవార్డు ప్రధానోత్సవంలో ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ మురళి ఉస్మానియా రిటైర్డ్ ప్రొఫెసర్ మరియు ఎమ్మెల్సీ కోదండరాం తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ఇన్కమ్ టాక్స్ కమిషనర్ జీవన్ లాల్ లావుడియా మరియు శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ అమరేష్ చేతుల మీదుగా అవార్డులను స్వీకరించడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించినటువంటి అవార్డు ప్రధానోత్సవంలో విద్యాలయం చైర్మన్ నల్ల ఇంద్రకరణ్ రెడ్డి అవార్డు సాధించినటువంటి విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇలాంటి పోటీ పరీక్షలలో విద్యార్థులు పాల్గొనడం వల్ల విద్యార్థులలో జిజ్ఞాస పెరిగి భవిష్యత్తులో జరిగే పోటీ పరీక్షలు సులభంగా ఎదుర్కొని విజయం సాధించడానికి దోహదపడతాయని తెలిపారు. జనరల్ సెక్రటరీ అయ్యన్న గారి భూమయ్య మాట్లాడుతూ "విద్యార్థుల కృషి, పట్టుదల వారికి గొప్ప విజయాలను అందిస్తాయి. ఈ పోటీలు వారికి భవిష్యత్తులో మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయి" అని అన్నారు.కార్యక్రమంలో అవార్డు సాధించినటువంటి విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ "మా పిల్లలు ఇలా ప్రతిభను ప్రదర్శించి పురస్కారాలు గెలుచుకోవడం ఎంతో గర్వంగా ఉంది. ఈ పోటీలు వారిలో విజయం సాధించే దృఢ సంకల్పాన్ని పెంచుతాయి. "ఇది కేవలం బహుమతుల కోసం పోటీ మాత్రమే కాదు, పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని, ఆలోచనాశక్తిని పెంచే గొప్ప అవకాశం.మా పిల్లలకు మంచి మార్గదర్శకత్వం అందించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు." అని పేర్కొన్నారు.ఈ



కార్యక్రమంలో విద్యాలయం వైస్ ప్రెసిడెంట్ అంబారాణి ముదుల్కర్, కరెస్పాండెంట్ మంచిరాల నాగభూషణం, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సీరం విజయలక్ష్మి , ఆమెడ కిషన్, ప్రిన్సిపల్ సామ మోహన్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న రేవంత్ సర్కారు

**- కాంగ్రెస్ పాలనలో చార్రిత్రిక బిల్లులకు అమోదం**
**- డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 20 (నిజం చెప్పుతాం)కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. గురువారం మామడ మండల%శీ% కేంద్రంలో లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల పార్టీ అధ్యక్షులు భుజంగా శ్రీనివాస్ రెడ్డి అధ్వర్యంలో 42%బీసీ రిజర్వేషన్ ఎస్సీ వర్గీకరణ లకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిశేకం చేశారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చడానికి కృషి చేస్తుందని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్, చెవేళ్ల డిక్లరేషన్ లో భాగంగా బీసీ బిల్లుకు చట్టబద్ధత,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించడంలో రేవంత్ రెడ్డి సర్కారు పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగు లింగారెడ్డి ,ప్రొద్దుటూరు రమణారెడ్డి ,పడాల శ్రీనివాస్ ,బాపయ్య ,మొహమ్మద్ రఫీ ,నల్ల లింగారెడ్డి ,మోతే ఆశన్న ,మోతే రాజన్న ,అంబటి సాయిరాం,మంగు లింగన్న ,తిరుమల్,ప్రశాంత్,శ్రీనివాస్ గౌడ్ ,సామ వికాస్ ,తదితరులు పాల్గొన్నారు

# ఆడ బిడ్డలను మోసం చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే

**- తలమడుగు మండలం లో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

తలమడుగు మర్చి 20 ( నిజం చెపుతాం ) : తలమడుగు మండల కేంద్రం లోని రైతు వేదిక లో మండల కేంద్రానికి చెందిన వివిధ గ్రామాల 72 మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ కేసిఆర్ గారి హయంలో 15 రోజులకు ఒక్కోసారి వచ్చే చెక్కులు ఇప్పుడు మూడు నాలుగు నెలల తరువాత వస్తున్నాయి తులం బంగారం ఇస్తానని హామీ ఇచ్చి అందరిని నట్టేట ముంచి మోసం చేశారాని మొన్న అసెంబ్లీ సాక్షిగా తులం బంగారం ఇవ్వము అని చెప్పి ఆడబిడ్డలను వారి కుటుంబ లను మోసం చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే అని ఏద్దేవా చేశారు అబద్దాలతో అధికారంలో వచ్చిన వాళ్ళకి రాబోయే రోజుల్లో ప్రజల చేతుల్లో భంగపాటు తప్పదు అని ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చెయ్యాలని కోరారు



అనంతరం తలమడుగు గ్రామంలో ఇటీవలే స్వర్గీయులైన పిడుగు గంగారెడ్డి మరియూ కొడిమెల నర్సింలు కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠపన కోసం నిర్మిస్తున్న గద్దెను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమర్వో రాజ్ మోహన్



ఎంపీడీఓ శేకర్ నాయకులు తోట వెంకటేష్ మెట్టె కిరణ్ కుమార్ పిడుగు అభిరామ్ రెడ్డి కేదారిశ్వర్ రెడ్డి నిత్యడి గంగాధర్ మాజీ సర్పంచ్ అబ్దుల్లా రవికాంత్ యాదవ్ సుదర్శన్ రెడ్డి మహిళా నాయకురాలు పల్లవి తహసీల్దార్ ఆఫీస్ సిబ్బంది సాయి కుమార్ ఇతర ప్రజా ప్రతినిధులు బారసా పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ కు వీధిలైట్లు మరమ్మతులు

## చేపట్టాలని వినతి పత్రాన్ని అందించిన కాంగ్రెస్ నాయకులు...



గండిపేట్, మార్చి 21 (నిజం చెపుతాం): గుడిమల్కాపూర్ ప్రధాన రహదారిలో వీధిలైట్లు వెలగడం లేదని వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని గుడిమల్కాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బి. దుర్గాప్రసాద్, ఖైరతాబాద్ యూత్ కాంగ్రెస్ లీడర్ సంతోష్ గౌడ్ లు గురువారం మధ్యాహ్నం కార్వాన్ సర్కిల్ 12 డిప్యూటీ కమిషనర్ శశిరేఖకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా గుడిమల్కాపూర్ ప్రధాన రహదారి అయిన గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ రోడ్డు పై వీధిలైట్లు వెలగడం లేదని దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. అంతేకాకుండా వీధిలైట్లు వెలగకపోవడంతో చీకటిగా ఉండడంతో అసాంఘిక కార్యక్రమాలు కూడా చోటు చేసుకుంటున్నాయని వారు పేర్కొన్నారు. బుడిగ జంగం బస్తి మెంబర్ ఎం. లక్ష్మణ్ తోపాటు తదితరులు వినతి పత్రాన్ని అందించిన వారిలో ఉన్నారు.

# రాంజీగోండ్ 167వ వర్ధంతి సభను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి

**- రాంజీగోండ్ వర్ధంతి నిర్వహణ కమిటీ నిర్మల్**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చి 20 (నిజం చెప్పుతాంఆదివాసీ వీరుడిని స్మరించుకోండిఈ వర్ధంతి సభ ఏప్రిల్ 9, 2025, ఖజానా చెరువు ప్రక్కన, ఎల్లపిల్లి రోడ్డ, కురన్నపేట్, నిర్మల్ వద్ద జరగనుంది.ఈరోజు వైస్సార్ కాలనీలో ఆదివాసీ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి తొడసం శంబు ఆత్రం గంగారం పటేల్ మాట్లాడుతూ, రాంజీగోండ్ భారతదేశపు తొలి గిరిజన పోరాటయోధుల్లో ఒకరు అని, 1857 సిపాయిల తిరుగుబాటుకు ముందు నుంచే ఆదిలాబాద్ జిల్లాలో బ్రిటిష్ శాసనాన్ని వ్యతిరేకించి పోరాడిన గొప్ప నాయకుడని గుర్తు చేశారు.రాంజీగోండ్ వీరోచిత పోరాటం:రాంజీగోండ్ 1836-1860 మధ్యకాలంలో జనగాం (ప్రస్తుత ఆసిఫాబాద్) కేంద్రంగా చేసుకుని బ్రిటిష్, నిజాం సైన్యాలకు ధీటుగా పోరాడారు. రోహిల్లా సిపాయిల తిరుగుబాటుకు నాయకత్వం వహించి, ఆదిలాబాద్, మహారాష్ట్ర, ఒడిశా, మధ్యప్రదేశ్ ప్రాంతాల్లో గోండ్వానా రాజ్యాన్ని తిరిగి స్థాపించాలనే లక్ష్యంతో పోరాటాన్ని కొనసాగించారు. 1860లో బ్రిటిష్ సైన్యానికి చిక్కి అండమాన్ జైలులో అమానుషంగా హతమార్చబడ్డారు.వెయ్యిమంది వీరుల ఉరి నిర్మల్ వెయ్యి ఊడలమర్రి చెట్టు:1860 మార్చి-ఏప్రిల్లో రాంజీగోండ్ ఆధ్వర్యంలో గిరిజన సైనికులు బ్రిటిష్ పాలకులకు గట్టి ప్రతిస్పందన ఇచ్చారు. నిజాం ప్రభుత్వం, బ్రిటిష్ సైన్యం కలిసి దాడి చేసి రాంజీగోండ్ సహా వెయ్యిమందిని పట్టుకుని, నిర్మల్ నడిబొడ్డున ఉన్న "వెయ్యి ఊడలమర్రి" చెట్టుకు ఉరి తీశారురాంజీగోండ్ స్మారక స్థూపం నిర్మించాలని డిమాండ్:రాంజీగోండ్ పోరాటాన్ని ప్రభుత్వం గుర్తించి, నిర్మల్ ట్యాంక్ బండ్ వద్ద ఆయన స్మారక స్థూపాన్ని ఏర్పాటు చేయాలని కమిటీ డిమాండ్ చేసింది. నిర్మల్లోని "వెయ్యి ఊడలమర్రి చెట్టు" వద్ద అధికారికంగా నివాళు లర్పించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరిందిఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు ఆత్రం గంగారాం, మాడవి జంగు, సీడం గంగాదాస్, గేడం నాగోరావ్, సీడం సంతోష్, సీడం గంగారాం, పెంద్రం ఆనందరావు, సోయం సూర్యభాన్, ఉయిక భీంరావు, గేడం గణేష్, నైతం భీంరావు, కుడిమెత విజయ్లి తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీకి రక్తదానం చేసిన యువకులు






ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 20 (నిజం చెప్పుతాం) నిర్మల్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో జిల్లా కేంద్రానికి చెందిన శివాని (26) అనే గర్భిణీకి ఆపరేషన్ నిమిత్తమై ఎ పాజిటివ్ రక్తం అవసరం ఉండగా వారి కుటుంబ సభ్యులు నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన సాయి ప్రకాష్ ని సంప్రదించారు. దీంతో నిర్మల్ మండలనికి చెందిన సూత్రవే అవినాష్, అనుముల నిఖిలేష్ గార్ల సహకారంతో వారికి కావాల్సిన ఎ పాజిటివ్ రక్తం అందజేయడం జరిగింది.ఒక్క ఫోన్ కాల్ చేయగానే నేనున్నానంటు వెంటనే స్పందించి ఎక్కడో దూరం నుండి వచ్చి రక్తదానం చేశాడు. ఈ విధంగా ముందుకు వచ్చిన రక్తదాతకు పలువురు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు రాజ్ కుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డికి ఆహ్వాన పత్రం అందజేత



మాడ్గుల, మార్చి 20(నిజం చెపుతాం): మండల పరిధిలోని పూర్వపు అందుగుల,నేటి కుభ్య తండా గ్రామపంచాతిలోని ఈనెల 21 నుండి26 వరకు జరిగే రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి అందుగుల గ్రామ తాజా మాజీ సర్పంచ్ జయలక్ష్మి రాజు ఆధ్వర్యంలో గురువారం ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ కొప్పుల జగన్ గౌడ్,సూదిని శ్రీనివాస్ రెడ్డి,సూదిని కొండల్ రెడ్డి, తాజా మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి,చిత్తాపురం నిరంజన్, చిత్తాపురం అనిల్, కొప్పుల శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ భాషా నాయక్, రవి, దేవాలయ చైర్మన్ అందుగుల వెంకట రామారావు, గోపీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి దేవి పల్లి రిజర్వేయర్ కల సాకారం అయిన వేళ

షాద్ నగర్ నిజం చెపుతాం మార్చి 20 లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం పై గత ప్రభుత్వం ఎన్నో గొప్పలు చెప్పి రాజకీయ పబ్బం గడుపుకుందని పదేళ్ల పాటు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మార్చిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు విడుదల చేసి ప్రభుత్వ అనుమతులు పొందడం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గొప్ప కృషికి నిదర్శనం అని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి అధ్యక్షులు, షాద్ నగర్ జెడ్పిటిసి పి వెంకట్రాంరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శంకర్ ను పలువురు ఘనంగా సన్మానించి, స్వీట్లు తినిపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి గొప్ప బహుమతి లక్ష్మీదేవి పల్లి రూపంలో ఇచ్చిందని అన్నారు. రిజర్వాయర్ ను కట్టడానికి గత ప్రభుత్వం చేతకాక చేతులెత్తేసిందని, ఏడాదిలోని గొప్ప అభివృద్ధి సాధించే దిశగా ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ చిత్తశుద్ధిని ఆయన ప్రశంసించారు. చేయాలన్న తపన దీక్ష కార్యదక్షత ఎమ్మెల్యే శంకర్ లో మొదటి నుండి ఉందని, ప్రాజెక్టు నిర్మాణం కోసం ఎన్నో ఉద్యమాలు ఆయన మలిచారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజల చిరకాల వాంఛ ఎమ్మెల్యే శంకర్ ద్వారా నెరవేరడం చరిత్రలో ఒక సువర్ణ అధ్యయమని వెంకటరామిరెడ్డి అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నీటిపారుదల శాఖకు రూ.23,354 కోట్లు కేటాయించారనీ ఇందులో.. కృష్ణా, గోదావరి పరీవాహకంలో ప్రాధాన్య ప్రాజెక్టులకు రూ.8,774 కోట్లను ప్రతిపాదించారన్నారు. ఈ ప్రాజెక్టుల పూర్తితో 4,22,911 ఎకరాలను 2025-26లో సాగులోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించుకుందని రూ.23,354 కోట్లలో రుణాల చెల్లింపు, ఉద్యోగుల జీతభత్యాలు, ప్రాజెక్టుల నిర్వహణకు గాను రూ.12,500 కోట్లు పోతే.. మిగతా రూ.10,754 కోట్లను ప్రాజెక్టుల నిర్మాణాలకు వెచ్చించనున్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ శాఖకు రూ.19,349.24 కోట్లు కేటాయించగా.. 2023-24లో రూ.29,766 కోట్లు, 2024-25లో రూ.22,284.96 కోట్లను కేటాయించిన విషయం తెలిసిందే. గత ఏడాదితో పోలిస్తే.. ఈ సారి కేటాయింపులు రూ.1,069.99 కోట్లమేర పెరిగాయి. కాగా, తాజా బడ్జెట్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని మరోసారి రుజువైందని జడ్పిటిసి వెంకటరామిరెడ్డి అన్నారు.





## మాడ్గుల కు 30 పడకల ఆసుపత్రి మంజూరు పట్ల హర్షంహో

### మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కాట్ల యాదయ్యగౌడ్..



మాడ్గుల మార్చి 20 (నిజం చెపుతాం):మండలాలు ఏర్పడి దాదాపు ముప్పై సంవత్సరాల కాలంలో అప్పట్లో మాడ్గుల మండల కేంద్రానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.మండల ప్రజల అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా జనాభా పెరుగుదల, కారణంగా ఆరోగ్య కేంద్రంలో అరకోర సిబ్బంది,సౌకర్యాలతో ఇప్పటి వరకు వైద్యం కుంటుపడింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇక్కడి జనాభా, అసౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని మాడ్గుల పెద్దలు సూదిని పద్మారెడ్డి,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,పిసిసి కార్యదర్శి సూదిని రాంరెడ్డి ల సహకారంతో సమస్యల పరిష్కారం కోసం ఉన్న ఆసుపత్రిని 30 పడకలకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంహోనుంచి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్థాయికి పెంచాలని,రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహకి విన్నవించగా ఆనాడు సానుకూలంగా స్పందించి ఈనెల 20న ఆసుపత్రి స్థాయి పెంచుతూ, నిర్మాణానికి దాదాపు పదమూడు కోట్లు ఆధిక నిధులు మంజూరు చేస్తూ ఆ శాఖ ప్రభుత్వ కార్యదర్శి ఉత్తర్వులు జారీచేశారు. ఆసుపత్రికి స్థాయిని పెంచి నూతన భవన నిర్మాణానికి ఆధిక నిధులు మంజూరు చేసిన సందర్భంగా మండల ప్రజల, ప్రజాప్రతినిధుల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రి దామోదర రాజనరసింహకి, ఎంపీ మల్లు రవికి,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి, సూదిని పద్మారెడ్డికి, సూదిని రామ్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు ప్రజల తరఫన తెలుపుతున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కాట్ల యాదయ్య గౌడ్, రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గ్యార నరసింహులు తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లకు కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం

షాద్ నగర్ నిజం చెపుతాం మార్చ్ 20 తెలంగాణ రాష్ట్రానికి, షాద్ నగర్ నియోజకవర్గానికి మంచి రోజులు వచ్చాయని స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ రంగారెడ్డి జిల్లా మాజీ చైర్ పర్సన్, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. కేశంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేష్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు పాలాభిషేకం చేశారు. బీసీలకు 42% రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో బిల్లులకు ఆమోదం తెలపడం హర్షనీయంఅని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చుకుంటూ నూతన పథకాలకు కూడా శ్రీకారం చూడుతూ భవిష్యత్తు కాలంలో మరింత అభివృద్ధిలో అగ్రోగామిగా నిలుస్తుందని విశాల ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కేటీఆర్ సభకు తరలి వెళ్ళిన హుజూర్నగర్ బీఆర్ఎస్ నాయకులు

హుజూర్ నగర్ మార్చి 20 నిజం చెపుతాం న్యూస్ బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావించి 25 సంవత్సరాలు (సిల్వర్ జూబ్లీ) పూర్తిచేసుకుంటున్న శుభ సందర్భంలో ఏప్రిల్ 27న వరంగల్లో నిర్వహించే భారీ బహిరంగ సభకు తరలి వెళ్లడంతో పాటు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను ఈ సంవత్సరం ఘనంగా నిర్వహించుకోవాలని ఇటీవల రాష్ట్ర పార్టీ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది . అందులో భాగంగా జిల్లాల వారీగా ఏర్పాటు చేస్తున్న సన్న హక సమావేశంలో భాగంగా ఈరోజు సూర్యాపేటలో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు భారస కార్యనిర్వక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు మాజీ మంత్రివర్యులు సూర్యపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి తో పాటు మాజీ ఎంపీ జిల్లా పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ బొల్లం మల్లయ్య యాదవ్ మాజీ జడ్పీ చైర్మన్ శ్రీమతి గుజ్జా దీపిక యుగంధర్ రావు హాజరై సిల్వర్ జూబ్లీ ఉత్సవాల నిర్వహణ మరియువరంగల్ లో నిర్వహించే భారీ బహిరంగ సభ ఏర్పాట్ల సంబంధించిన విషయాల్లో దిశ నిర్దేశం చేస్తారని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ సీనియర్ నాయకుడు డాక్టర్ కే ఎల్ ఎన్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ నబీ పేర్కొన్నారు సూర్యాపేటలో బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాల సమావేశానికి వెళ్ళిన వారిలో మాజీ సర్పంచులు పల్లె నాగిరెడ్డి గుజ్జుల సుజాత అంజిరెడ్డి కీత జయమ్మ ధన మూర్తి అద్దంకి సైదేశ్వరరావు మాజీ వైస్ ఎంపీపీ రెక్కల శంబిరెడ్డి మండల నాయకులు కామిశెట్టి వెంకటేశ్వర్లు సారెడ్డి భాస్కర్ రెడ్డి నంది రెడ్డి సైదిరెడ్డి మున్నీర్ మండల యూత్ నాయకులు వీరమల్ల సుందరయ్య ములకలపల్లి రాంబాబు రేఖ నాగేశ్వరరావు ముక్కెర్ల మట్టయ్య తోట బిక్షం సామల బ్రహ్మారెడ్డి అంజి రవీందర్ వెంకటేశ్వర్లు నాగరాజు శ్రీనివాస్ రెడ్డి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### - సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి



గరిడేపల్లి మార్చి 20 (నిజం చెపుతాం) అభివృద్ధి ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కీతవారి గూడెంలో 20 లక్షల ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తుందని ఆయన అన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో మండలం అన్ని రంగాల్లో ముందుంటుందన్నారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజా శ్రేయస్సు దేయంగా ప్రజా సంక్షేమం లక్ష్యంగా ప్రజా పాలనలో మండల అభివృద్ధికి కృషి జరుగుతుందన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో, అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండేది. టిఆర్ఎస్ పాలనలో మండలంలో రోడ్లపై కనీసం గుంటలు కూడా పూడ్చ లేదని, ప్రస్తుతం మండల కేంద్రం నుండి ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు, గ్రామాల్లో సిసి రోడ్లతో పాటు డ్రైనేజీ వ్యవస్థను క్లియర్ చేయడం జరిగిందన్నారు. అందు కొరకు గౌరవ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పూర్తి సహకారంతో గ్రామాల అభివృద్ధి జరుగుతుంది అన్నారు. ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం, త్వరలో రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డుల ద్వారా సామాన్యులకు త్వరలో సన్నబియ్యం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు రామంజిగౌడ్, రాయని గూడెం పిఏసిఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు షేక్ మున్నిషా చాంద్ మియా, బాల్తూరి సందీప్, పాకాల పరమేష్, నాయకులు కీత సోమయ్య, పెండెం ముత్యాల గౌడ్, నర్సింగ్ వెంకటేశ్వర్లు, సాగి నరసింహారావు, భానోత్ వెంకటేశ్వర్లు, బొల్లపల్లి సైదులు, సాంబయ్య వెంకన్న బండారు అంజయ్య, బండారు సైదులు, టి కృష్ణమూర్తి, బొమ్మ కంటి వెంకయ్య, గుండు సైదులు, వరికుప్పల శ్రీను, నర్సింగ్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## సేవా రంగంలో వాసవి క్లబ్ ను అగ్రగామిగా తీర్చిదిద్దుతా.



### - వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి.

నేరేడుచర్లమార్చి,20 (నిజం చెపుతాం న్యూస్): సేవారంగంలో జిల్లాలోని వాసవి క్లబ్బులను ఇతర జిల్లాల కంటే అగ్రగామిగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వాసవి క్లబ్ సూర్యాపేట జిల్లా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎస్ఆర్కె అపార్ట్మెంట్ ఆవరణలో తొలిసారిగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నేరేడుచర్ల వాసవి క్లబ్ అధ్యక్షురాలిగా సేవా రంగంలో అడుగుపెట్టి వివిధ హోదాలలో పనిచేసి వాసవి క్లబ్ వి 104 ఏ గవర్నర్ గా ఉన్నత లక్ష్యాలతో పదవీ బాధ్యతలు చేపట్టానన్నారు. క్లబ్ నియమ నిబంధనలకు అనుగుణంగా ప్రతి ఏడాది మూడు క్యాబినెట్ సమావేశాలు నిర్వహించి భవిష్యత్తు సేవా కార్యక్రమాల పై విస్తృతస్థాయిలో చర్చలు జరపాల్సి ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ ఆదేశానుసారం ఈనెల 23 న మిర్యాలగూడ లోని ఎం.వి.ఆర్ ఏసీ ఫంక్షన్ హాలులో ఉదయం 11 గంటలకు తొలి క్యాబినెట్ సమావేశాన్ని నిర్వహించ తలపెట్టినట్టు తెలిపారు. ఈ తొలి క్యాబినెట్ సమావేశానికి ఐఇసి ఆఫీసర్ విద్యాసంకల్ప్ దర్శి శ్రీనివాస రావు గుప్త ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని హోదాలు కలిగిన జిల్లా క్యాబినెట్ సభ్యులు జిల్లాలోని వాసవీ, వనితా క్లబ్బుల పి ఎస్ టి లు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం నిక్షయ కార్యక్రమంలో భాగంగా నిరుపేదలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. సమావేశంలో వాసవీ మరియు వనితా క్లబ్ అధ్యక్షులు యీగా శ్రీనివాసరావు, గరిణె జ్యోతి, ప్రధాన కార్యదర్శి ఐతా సుమంత్, జిల్లా ఆరోగ్యశ్రీ శిబిరాల ఇన్చార్జ్ రాచకొండ శ్రీనివాసరావు, జిల్లా అమ్మకు గౌరవం ఇంచార్జ్ కందిబండ శ్రీనివాసరావు, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీ నరసింహారావు, జిల్లా చైర్మన్ కొత్తా లక్ష్మణ్, జిల్లా కమ్యూనిటీ ఇంచార్జ్ కందిబండ వాసంతి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ గెల్లి లక్ష్మీ ప్రసన్న, సోమప్ప దేవాలయ చైర్మన్ చిత్తూరు సత్యనారాయణ, వాసవీ క్లబ్ మాజీ అధ్యక్షుడు గోళ్ళ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


## గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యల పరిష్కరించాలి

### - చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



గరిడేపల్లి మార్చి 20 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది కొన్ని నెలలుగా జీతాలు రాక నానా ఇబ్బందులు పడుతున్న నేడూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీ సిబ్బంది శ్రమను గుర్తించకుండా వారికి ప్రతి నెలనెలా ఇవ్వాల్సిన జీతాలు ఇవ్వకపోవడంతో గ్రామ పంచాయతీ సిబ్బంది నానా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది అని వారి జీవితం కొనసాగడం కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఇంతటి దుర్భరమైన జీవితం కొనసాగిస్తూ ఉన్న గ్రామ పంచాయతీ సిబ్బందిని నేటి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా గ్రామ పంచాయతీ సిబ్బందిని ఇబ్బందులు పెట్టడం ఏమాత్రం సమంజసం కాదని సీఐటీయూ జిల్లా నాయకులు షేక్ యాకుబ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రెజరీలో ఉన్న ఆరు నెలల వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలి అని గ్రామ పంచాయతీ సిబ్బంది జీతాలు వెంటనే విడుదల చేసి వారికి న్యాయం చేయాలి అని ఈ నెల 25 న చలో హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అందుకు పర్మిషన్ కావాలి. అని గరిడేపల్లి మండల ఎంపీడీవో ఆర్ సరోజ కి సీఐటీయూ జిల్లా నాయకులు షేక్ యాకుబ్ వినతి పత్రం అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఇస్సాక్ రామారావు నాగచారి రాజు బాబు వెంకన్న సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పార్కలగండి బోడ్రాయి,శ్రీ ముత్యాలమ్మ తల్లి వారి తృతీయ వార్షికోత్సవం



దమ్మపేట,మార్చి-20,(నిజం చెప్పడం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం పార్కలగండి గ్రామం లో ఆలయ కమిటీ సభ్యులు కాకా శివ శంకర్ ప్రసాద్ గారి ఆహ్వానం మేరకు పార్కలగండి గ్రామం లో నాభిశిల( బోడ్రాయి,గ్రామ దేవత( ముత్యాలమ్మ) అమ్మ వారి తృతీయ వార్షికోత్సవనికి ముఖ్య అతిథి గా హాజరు అయి పూజ కార్యక్రమం లో పాల్గొన్నా మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు , వర్గెల పూజ ఈ కార్యక్రమం లో పద్దం.అశోక్ ,కీసరి రమేష్ ,కొండ్రు రంగా , సోయం సురేష్ ,కుర్సం గంగరాజు మరియు తధితరులు పాల్గొన్నారు

# అగ్ని ప్రమాద బాధితులకు లైన్స్ క్లబ్ చేయూత



భద్రాచలం మార్చి 20( నిజం చెబుతాంన్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఇటీవల అగ్ని ప్రమాదానికి గురై సర్వం కూలిపోయిన ఎట్ట పాక మండలంలోని తోటపల్లి గ్రామానికి చెందిన ధారా వెంకటేశ్వర్లు కాటూరి నరసమ్మ కుటుంబాలకు లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో నక్క వెంకన్న సిద్దారెడ్డి ల సౌజన్యంతో నిత్యవసర వస్తువులను గురువారం అందించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షులు చిట్టినీడు రామలింగేశ్వర రావు మాట్లాడుతూ తోటపల్లి గ్రామంలో అగ్ని ప్రమాదానికి గురై రెండు పూరీలు పూర్తిగా దగ్ధం అయిపోవడంతో ఆ రెండు కుటుంబాలు నిస్సహాయ స్థితికి చేరుకున్నాయని అన్నారు. సర్వం కోల్పోయిన రెండు కుటుంబాలకు ఆసరాగా ఉండాలనే లక్ష్యంతో ప్రముఖులైన నక్క వెంకన్న సిద్దారెడ్డిలు వెంటనే స్పందించి రెండు కుటుంబాలకు సరిపోయే నిత్యవసర వస్తువులను లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో అందించడం అభినందనీయమని అన్నారు. ఆపదలో ఉన్న తోటి వారికి సహాయం చేయడమే లైన్స్ క్లబ్ యొక్క ప్రధాన లక్ష్మణ్ దానికి అనుగుణంగానే అవసరం ఉన్న వరకు సహాయ సహకారాలు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొనగా నక్క వెంకన్న సిద్దారెడ్డి చేతుల మీదుగా బాధితులకు కిట్లను అందించారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం**



భద్రాచలం మార్చి 20 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,భద్రాచలం పట్టణంకి చెందిన వారు ఆరోగ్యం బాగొలేక ప్రైవేట్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొంది వాటికి సంబంధించిన బిల్లులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ కి అప్లై చేయగా వారికి చెక్కులు రావడం జరిగింది. అట్టి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,చేతుల మీదుగా సంబంధిత వారికి అందజేసారు.లంక నాగేశ్వరరావు చర్ల మండలం కొత్తగూడెం గ్రామం 60000.వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ



**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు మణుగూరు మండలానికి చెందిన 39 మందికి 39,04524, లక్షల విలువ గల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని తెలియజేశారు మీ కుటుంబంలో ఆడబిడ్డకు పెళ్లి చేసి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేస్తుందని ఈ డబ్బులు జాగ్రత్తగా మీ కుటుంబ అవసరాలకు వాడుకోవాలని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో మణుగూరు ఎమ్మార్వో రాఘవ రెడ్డి మణుగూరు ఎంపీడీవో శ్రీనివాసురావు మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ ,టౌన్ అధ్యక్షులు శివ సైదులు మహిళ మండల అధ్యక్షులు సౌజన్య మణుగూరు శివాలయం గుడి చైర్మన్ కూచిపూడి బాబు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# సి కత్తి గూడెం ఇసుక ర్యాంపులో అవినీతిపై సిబి.సిఐ.డి విచారణ జరపాలి...

**- రైతులకు జరుగుతున్న నష్టాల్ని అరికట్టాలి.**
**- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి..**
**- ప్రజా పందా ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం... సిపిఐ ఎంఎల్ ప్రజాపందా మండల కార్యదర్శి.. పాలెం**

చర్ల మార్చి 20( నిజన్యూస్)చర్ల మండలం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద ఆధ్వర్యంలో గురువారం ఇసుక ర్యాంపుల వల్ల రైతులకు జరిగే నష్టాలని ర్యాంపులో జరిగే అక్రమాలను సి బి సి ఐ డి చేత విచారణ జరిపించాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ ప్రజాపందా మండల కార్యదర్శి పాలెం చుక్కయ్య ఆధ్వర్యంలో చర్ల తాసిల్దార్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ చర్ల మండల కార్యదర్శి పాలెం సుక్కయ్య డివిజన్ నాయకులు సాయి అన్న మాట్లాడుతూ.ఇసుక అక్రమాలను అరి కట్టాలని మిర్చి మొక్కజొన్న రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారుఇసుక రాంపులకు రేసింగ్ కాంట్రాక్ట పద్ధతిని రద్దు చేసినప్పటికీ ఇప్పటికీ రీజనింగ్ కాంటాక్ట్ ఆధీనంలో ఇసుక ర్యాంపులు కొనసాగుతున్నాయి అన్నారు.చర్ల మండలంలో ఇసుక ర్యాంపులు పరిమితికి మించిన తీసి హైదరాబాద్ ఇతర పట్టణ కేంద్రాలకు తరలిస్తూ కోట్లాది రూపాయలని దంటుకుంటున్న రేసింగ్ కాంట్రాక్టర్ పై చర్యలు శూన్యం ఆరోపించారు జిల్లా కలెక్టర్ డీసిల్టింగ్ వద్దని రద్దు చేసిన జీవో ని మరల మరో జిల్లా కలెక్టర్ ఆ ర్యాంపుకి పరిమిషన్ ఇచ్చారని ఇసుక ర్యాంపు కి మెజర్మెంట్స్ ఇచ్చినప్పటికీ తీసిన ఇసుక 2,50,000 క్యూబిక్ మీటర్ల అని అధికారికంగా ఉన్నప్పటికీ అక్కడ ఆరు లక్షల క్యూబిక్ మీటర్లు తీసి అనధికారి గంగా లెక్కలు చూపుతూ కోట్లాది రూపాయల రైజింగ్ కాంట్రాక్టులు దన్నుకుంటున్నారని అన్నారు అదనంగా ఇసుక వేస్తూ రేసింగ్ కాంట్రాక్టర్లు ఇస్తానుసారంగా చేస్తున్న అధికారులు ఇప్పటివరకు చర్యలు ఎందుకు చర్యలు తీసుకోక పోవడం అంతర్యాయం ఏమిటని అన్నారు అనుమతిలిచ్చిన ప్రతి ఇసుక ర్యాంపు క్వాంటిటీ ఎంత ఇప్పటివరకు తీసినది ఎంత అనే విషయంపై దర్యాప్తు చేయకుండా ఇష్టానుసారంగా బిల్లులు పెట్టుకుంటూ కోట్లాది రూపాయలని దండుకుంటున్న ప్రభుత్వం పట్టించుకోని పరిస్థితి. ఉందన్నారు ఇప్పుడు ప్రభుత్వం అదనంగా



ఇసుకపోకుండా చర్యలు తీసుకుంటామని చెబుతున్నప్పటికీ ఇప్పటివరకు జరిగిన అవినీతిపై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని విచారణ చేయట్లేదో అర్థం కాని పరిస్థితి. ఏర్పడిందన్నారు సంబంధిత అధికారులు మండలంలోని సి కొత్తగూడెం ర్యాంపులో జరిగిన అవినీతిపై విచారణ చేసి రేసింగ్ కాంట్రాక్ట ర్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సిమిడి సుజాత చర్ల మండల నాయకులు చింతకాయల సరళ పాలెం నాగరాజు కల్లూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# జ్యోతి బాపూలే అవార్డు గ్రహీత నాగుల జ్యోతికి ఘనసన్మానం

**- రైల్వే స్టేషన్ పద్మ గూడెం గ్రామస్తులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణబీ మార్చి 20 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం రైల్వే స్టేషన్ పద్మ గూడెం నందు సామాజిక కార్యకర్త రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత నాగుల జ్యోతిని సత్కరించిన రైల్వే స్టేషన్ పద్మ గూడెం గ్రామస్తులు బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాలికలపై అత్యాచారాలు లాంటి ప్రధాన సమస్యలపై మణుగూరు సమీప గ్రామాలలో తన వంతు కర్తవ్యం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇటీవ రాష్ట్ర ప్రభుత్వం మరియు జ్యోతిబా పూలే జయంతి వేడుకల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులో సామాజిక సేవలో రాష్ట్రస్థాయి పురస్కారాన్ని అందుకున్న మణుగూరు రైల్వే స్టేషన్ కొత్త పద్మ గూడెం బీసీ కాలనీ వాసి నాగుల జ్యోతి నీ సింగరేణి పునరావాస రైల్వే స్టేషన్ పద్మ గూడెం గ్రామస్తులు గ్రామంలో ఆత్మీయ సత్కారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్ద లు పద్దం సుశీల, పద్దం నర్శక్కలు మాట్లాడుతూ భర్త ఇరువురు ఆడపిల్లలు చక్కటి సంసారం సముద్రంలో ప్రశాంతంగా సాగిపోతున్న నావలా సంతోషంగా గడిచిపోతున్న సమయంలో పెను తుఫానులా కరోనా సమయంలో భర్త నరేష్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో ఇద్దరు పిల్లలతో జ్యోతి ఎంతగా తల్లడిల్లిందో తాము పక్కనుండి చూసామని గుండె ధైర్యంతో కష్టాలను ఎదురొడ్డి నిలబడిందని సామాజిక కార్యక్రమాల్లో చురుకైన పాత్రను పోషించి ప్రత్యేకించి బాలల హక్కుల పై అలుపెరుగని పోరాటం చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తూ అధికారుల మన్ననలతో పొందటంతో పాటు తమ గ్రామ మహిళగా రాష్ట్ర ప్రభుత్వ అవార్డును కూడా పొందటం పలువురి ప్రశంసలు అందుకోవటం అభినందనీయమని వారు కొనియాడారు. అనంతరం శాలువాతో గ్రామస్తులు, బంధుమిత్రులు జ్యోతిని ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పద్దం సుశీల, నరసమ్మ, స్వరూప, సున్నం భద్రమ్మ తాటి వాణి ,లిల్లీ



పుష్ప, అనూష తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు కేటాయించిన స్థలాలను తక్షణమే అప్పగించాలి

**- టీడీపీ రాష్ట్ర నేతలు కనుకుంట్ల, కుమార్ కాపా కృష్ణమోహన్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: మార్చి 20 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గతంలో జర్నలిస్టులకు కేటాయించిన స్థలాలను, తక్షణమే జర్నలిస్టులకు అప్పగించాలని టీడీపీ రాష్ట్ర నాయకులు. కనుకుంట్ల కుమార్, కాపా కృష్ణమోహన్ డిమాండ్ చేశారు. గురువారం గంగ హుస్సేన్ బస్తిలో జర్నలిస్టులు దీక్ష చేస్తున్న ప్రాంగణాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. జర్నలిస్టులకు గజం 8 రూపాయల చొప్పున ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఉచితంగా ఇవ్వాల్సింది పోయి గజం 4800 రూపాయలు అనడం సరైన పద్ధతి కాదని దీన్ని టిడిపి తరపున వ్యతిరేకిస్తున్నామని, ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో జర్నలిస్టుల దీక్ష చేయడం చాలా బాధాకరమన్నారు. జర్నలిస్టు సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే స్పందించి జర్నలిస్టులకు గజం 8 రూపాయల



చొప్పున ఇచ్చే విధంగా చొరవ చూపాలని, ఈ విషయంపై కలెక్టర్ కూడా స్పందించి ప్రభుత్వానికి ప్రపోజల్ పెట్టాలన్నారు. గతంలో సింగరేణి భూములను ప్రవేట్ వ్యక్తులపై ఆక్రమించుకుంటే గజం 25 రూపాయలు చొప్పున ఇచ్చేవారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు ఎండీ అక్బర్ పాషా, ఉదయ్, కిరణ్ విజయ్, తేజ తదితరులు పాల్గొన్నారు.

# 10 విద్యార్థులు ఏకాగ్రతతో పరీక్షలు రాయండి

**- ఐటీడీఏ పీవో రాహుల్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మార్చి 20 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాబీ10వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులు మనసులో ఎటువంటి భయాందోళనలు పెట్టుకోకుండా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ధైర్యంగా ఏకాగ్రతతో మనసు పెట్టి ప్రత్యేక దృష్టి సారించి పరీక్షలు బాగా రాసి, ఏ గ్రేడ్ లో పాస్ కావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఐఏఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు మంచిగా రాస్తే మీకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, మనస్ఫూర్తిగా బెస్ట్ విషెస్ తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. శుక్రవారం నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్న సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు విషెస్ తెలియజేస్తూ, ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసే ఈ పరీక్షలు మీరు ప్రశాంతంగా వ్రాసేందుకు సంబంధిత హెచ్ఎం, ఉపాధ్యాయులు అన్ని ఏర్పాట్లు చేశారని, విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురి కావద్దని, భయపడవద్దని, నిర్భయంగా ధైర్యంగా పరీక్షలు రాయాలని, ఈ పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితానికి మైలురాయని, ఈ మైలురాయిని అధిగమించడానికి మీరు ఎంత దృఢంగా నిలబడతారో మీ ఉజ్వల భవిష్యత్తుకు ఆధారపడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఈ పరీక్షల సమయంలో ధైర్యంతో ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయడం ద్వారా విజయం సాధిస్తారని, పరీక్షల్లో విజయం సాధించడానికి ప్రణాళికబద్ధంగా చదివి, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పరీక్షలు అంటే భయపడకుండా అన్ని ప్రశ్నలకు స్పష్టంగా సమాధానాలు రాయాలని, మానసిక ఒత్తిడిని అధిగమించి, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు 55, వసతిగృహాలు 21, బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు 03, మొత్తం 79 ఇన్స్టిట్యూషన్లలో 2665 మంది 10వ తరగతి గిరిజన విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు వ్రాస్తున్నారని, ఇందులో బాలురు 1423, బాలికలు 1242 కలిపి 2665 మంది పిల్లలు పరీక్షలకు హాజరవుతున్నారని, అందుకు సంబంధిత ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, విద్యార్థినీ విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరవేసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లల వెంట పరీక్షా కేంద్రాలకు తీసుకెళ్లడానికి ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి ఎంతో ప్రతిష్టాత్మకమైన పరీక్షల్ ను ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని, పరీక్షలు జరుగు సమయంలో వైద్య సిబ్బంది ప్రతి పరీక్షా కేంద్రంలో అందుబాటులో ఉండాలని, పారిశుద్ధ్యం, త్రాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యం, తప్పనిసరిగా ఉండాలని, విద్యార్థిని విద్యార్థులు అస్వస్థతకు గురి అయితే తగినన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఎలాంటి



మాల్ ప్రాక్టీస్ కు ఆస్కారం లేకుండా ప్రశాంతంగా పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించి ఐటిడీఏకు మంచి పేరు తేవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పిల్లలందరూ ఎటువంటి భయం లేకుండా, ఒత్తిడికి గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పరీక్షలు బాగా రాసి నూరు శాతం ఫలితాలు సాధించి రాష్ట్రంలోని ఐటీడీఏ ల కంటే భద్రాచలం ఐటీడీఏ లోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించి అగ్రస్థానంలో నిలపాలని ఆయన తెలుపుతూ పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు మనస్ఫూర్తిగా దీవిస్తున్నానని ఆయన తెలిపారు.

# 69 జి ఓ కు నిధులు కేటాయించకుండా రైతాంగాన్ని మోసం చేసిన సర్కార్



నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి 20 ( నిజం చెపుతాం) రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొం %జీపీ%త జిల్లాలో 69 జి ఓ ద్వారా చేపట్టాల్సిన నారాయణపేట–కొడంగల్ ఎత్తి పోతల పథకానికి వార్షిక బడ్జెట్ లో నిధులు కేటాయించకుండా ప్రభుత్వం ఈ ప్రాంత రైతాంగాన్ని మోసం చేసిందని నారాయణపేట మండల బిజెపి అధ్యక్షురాలు జ్యోతి సాయిబన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి మానస పుత్రిక అయిన ఈ ఎత్తి పోతల పథకానికి నిధులు కేటాయించక పోవడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు.సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ ఎత్తి పోతల పథకాన్ని రెండేళ్లలో పూర్తి చేసి పంటలకు నీరు అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.కానీ ముఖ్యమంత్రి సారధ్యం వహిస్తున్న జిల్లాలోని ఈ ఎత్తి పోతల పథకానికి నిధులు కేటాయించకుండా మొండి చెయ్యి చూపడం చూస్తే పాలకులకు ఈ ప్రాంత అభివృద్ధిపై ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చునని అన్నారు.ఈ సమావేశంలోనే నారాయణపేట– కొడంగల్ ఎత్తి పోతల పథకానికి ప్రతి బడ్జెట్ ప్రవేశపెట్టి నిధులు కేటాయించి నిరందించి మాట నిలుపుకోవాలని డిమాండ్ చేశారు.

# పేద ప్రజలను ఆదుకోవడంలో ముందు ఉండాలి

**- ఎమ్మెల్యేబండారు లక్ష్మారెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 20 (నిజం చె బు తా ం ) బి ఆ ర్ ఎ న్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా చిలుకనగర్ డివిజన్ కుమ్మరి కుంటకి చెందిన టిఆర్ఎస్ పార్టీ నిరుపేద కార్యకర్త విజయ కుమారునికి ఇంజనీరింగ్ చదువు నిమిత్తం లాప్టాప్ అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయాలని, "మానవసేవే–మాధవసేవాలి అని నిత్యం చిలుకనగర్ డివిజను ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజలకు సేవ చేసే గుణం మంచి మనసున్న నాయకుడు అని గుడి మధుసూధన్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో చిలుకానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమకారులు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 20 ( ని జ ం చె బు తా %శీ%)బడుగు వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ రాష్ట్ర సాధకుడు, పోరాట యోధుడు , పిలిస్తే పలికే నాయకుడు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ కు తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, భగవంతుడు వారికి ఆయువు ఆరోగ్యం ,ఐశ్వర్యాన్ని కలిగించాలని మనసారా కోరుకుంటున్నాను అన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన మండల కాంగ్రెస్ నాయకులు



ఊర్కొండ న్యూస్ 20 నిజం చెబుదాం ఉర్కొండ: ఊరుకొండ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ నాయకులు , యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును, బీసీ వర్గాలకు 42 శాతం బిల్లును అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి , జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేస్తూ ఊరుకొండ మండల కేంద్రంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉరుకొండ మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువజన విభాగం నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ముత్యాలమ్మ నగర్‌లో అంగన్వాడి కేంద్రం ప్రారంభోత్సవం

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మార్చి 20 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ముత్యాలమ్మ నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ముత్యాలమ్మ నగర్ లో నూతనంగా నిర్మించిన అంగన్వాడి కేంద్ర ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం అనంతరం అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన జ్యోతి జ్వాలను వెలిగించి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి మణుగూరు మండలం ఎమ్మార్వో రాఘవ రెడ్డి , మణుగూరు ఎంపీడీవో శ్రీనివాస రావు ఎంఈఓ నాగజ్యోతి సిడిపిఓ జయలక్ష్మి ఐటీడీఏ డి ఈ మధుకర్ , ఏ ఈ ప్రసాద్ ,మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్



అధ్యక్షులు తరుణ్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సతీష్ టౌన్ అధ్యక్షులు శివ సైదులు మహిళ మండల అధ్యక్షులు సౌజన్య మణుగూరు శివాలయం గుడి చైర్మన్



కూచిపూడి బాబు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# అణగారిన వర్గాల అభివృద్ధియే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే డా. చిట్టెం. పర్ణిక రెడ్డి.**

**- రిజర్వేషన్లపై గ్రామ గ్రామానా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి.**

**- బిసిలకు 42% రిజర్వేషన్లు కల్పించడంతో ఎమ్మెల్యేకు ఘన సన్మానం.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి 20 ( నిజం చెపుతాం)రాష్ట్రంలో అణగారిన వర్గాల అభివృద్ధియే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బిసి లకు 42%రిజర్వేషన్లు కల్పించడం అదేవిధంగా యస్సి వర్గీకరణ చేసి అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందడంతో గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ కుల సంఘాల నాయకులు ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి ని శాలువా, పూలమాలలాతో ఘనంగా సన్మానించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల అధ్యక్షులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.చిట్టెం.పర్ణిక రెడ్డి మాట్లాడుతూ బిసి లకు 42% రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం పెద్ద సాహసోపేతా నిర్ణయం అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ"కిస్ కీ కితిని అబాది –ఉతిని హిస్సేదారి(దేశంలో ఎవరుఎంత ఉన్నారో వారికి అంత భాగస్వామ్యం)అనే నినాదంతో దేశవ్యాప్తంగా పాదయాత్ర చేయడం జరిగిందని, పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అధిక శాతంఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందన్నారు.గత ఎన్నో సంవత్సరాలుగా బిసి రిజర్వేషన్ల కోసం,ఎస్సీ వర్గీకరణ కోసం అణగారిన వర్గాలు కొట్లాడిన ఫలితం లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన 15 నెలల్లోనే పారదర్శంగా శాస్త్రీయ పద్ధతిలో కుల గణన సర్వే నిర్వహించి ఆ సర్వే ఆధారంగా రాష్ట్ర జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లును చట్టబద్ధం చేయడం జరిగిందన్నారు. కులగణన సర్వేపై ప్రతిపక్ష పార్టీలు ఎన్నో ఆరోపణలు అడ్డంకులు సృష్టించిన ప్రభుత్వం వెనక్కి తగ్గకుండా అణగారిన వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందాలనే ఉద్దేశంతో రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేసిన మాదిగ సోదరుల న్యాయ పోరాటాన్ని గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలుకై చట్టబద్ధం చేయడం జరిగిందన్నారు. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో, ఉద్యోగ నోటిఫికేషన్ లో లబ్ది చేకూరే విధంగా రిజర్వేషన్లు అమలు చేయడం జరుగుతుందన్నారు. మన జిల్లా వాసి అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అండగా ఉంటూ అభివృద్ధి చేసుకుందామన్నారు. రిజర్వేషన్లపై గ్రామ గ్రామానా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో అన్ని రంగాలతో పాటు, సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తూ బడ్జెట్లో ముఖ్యంగా మహిళా సంక్షేమం కోసం అధిక మొత్తంలో నిధులు కేటాయించడం పట్ల మహిళా ఎమ్మెల్యే గా సంతోషం వ్యక్తం చేస్తున్నన్నారు. రైతు సంక్షేమం కోసం దేశంలో ఎక్కడ లేని విధంగా 21 వేల కోట్ల రూపాయలతో రైతు రుణమాఫీ



చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో 195 కోట్ల రూపాయల రుణమాఫీ జరిగిందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలగా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎండి సలీం, వివిధ మండలాల అధ్యక్షులు రవీందర్,నరహరి, బాల్ రెడ్డి,కోట్ల రవీందర్ రెడ్డి,విద్యాసాగర్ గౌడ్,ఆర్టిఏ బోర్డు మెంబర్ పోషల్ రాజేష్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట్ల. మధుసూదన్ రెడ్డి,వివిధ కుల సంఘాల నాయకులు మనోహర్ ప్రసాద్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మహేష్, బోయ శరణప్ప,వెంకు గౌడ్,మహమూద్ ఖురేషి,యూసఫ్ తాజ్, డా.సాయిబాబు,అనిలకుర్వ మనోజ్,చిన్నయ్య యాదవ్,పవన్, తదితరులు పాల్గొన్నారు.

# జంట కార్పొరేషన్‌లలో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ భారీ ర్యాలీ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మార్చి 20 (నిజం చెబుతాం)పీర్జాదిగూడ, బోడుప్పల్ జంట మున్సిపల్ కార్పొరేషన్ లలో –ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ బిల్లు పై విజయోత్సవ ర్యాలీ ముఖ్య అతిథులు: మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేష్ యాదవ్, మాజీ శాసనసభ్యులు సుధీర్ రెడిగురువారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం నుండి మేడిపల్లి లోని చెంగిచెర్ల చౌరస్తా వరకు బోడుప్పల్ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల బిల్లు, ఎస్సీ వర్గీకరణలకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి హాజరై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, పార్టీ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని, బీసీల హక్కులను రక్షించడం కోసం బీసీ రిజర్వేషన్ల బిల్లు తీసుకువచ్చిందని



తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడం ద్వారా ఎస్సీ సామాజిక వర్గాలలోని అన్ని ఉపవర్గాలకు న్యాయం జరిగేలా కృషి చేశామని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మక హామీలను అమలు చేయడంలో ఎప్పుడూ ముందుంటుందని, ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసం నిస్వార్థంగా పనిచేస్తుందని చెప్పారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు అందించడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని, భవిష్యత్తులో కూడా పార్టీని అండగా నిలిపేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో



పీర్జాదిగూడ,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ల మాజీ మేయర్లు అమర్ సింగ్, తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహ్మా రెడ్డి,జంట కార్పొరేషన్ ల మాజీ కార్పొరేటర్లు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జ్ లు, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిటీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చిల్కానగర్ డివిజన్లో ఒక కోటి రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి







**- అభివృద్ధికి మారుపేరు చిల్కానగర్ డివిజన్ : ఎమ్మెల్యే బండారి కార్పొరేటర్ బన్నాల,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 20 (నిజం చెబుతాం)చిల్కానగర్ డివిజన్ లో సుమారు 1 కోటి రూపాయల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ మాజీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ముఖ్య అతిథులుగా విచ్చేసి శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేశారుబ్యాంక్ కాలనీలో సుమారు 80 లక్షల రూపాయల వ్యయంతో స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్లైన్ పనులకు శంకుస్థాపన చేశారుకళ్యాణపురి ఇందిరా నగర్ కాలనీలో నూతన బోరు, మోటార్ పనులకు శంకుస్థాపన చేశారు,హైకోర్టు కాలనీ నుండి కావేరి నగర్ కల్వర్టు వరకు మేజర్ నాలా డిసిల్టింగ్ పనులను ప్రారంభించారు,చిల్కానగర్ గుట్టపై, బ్రహ్మంగారి ఆలయం ఎదురుగా, నార్త్ కళ్యాణ్ పూరీ పార్క్ లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ నీ ప్రారంభించారు,అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లో అటు బస్తీలలో, కాలనీలలో అన్ని ప్రాంతాల అభివృద్ధి సమానంగా జరుపుతున్నామని డివిజన్ లో మౌలిక సదుపాయాలు స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్ లైన్లు, సీసీ రోడ్లు, ఓపెన్ జిమ్ లు, సీవరేజ్ లైన్లు ప్రణాళిక బద్ధంగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు,అదేవిధంగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ప్రతినిత్యం ప్రజలతో మమేకమై తిరుగుతూ కాలనీలలో బస్తీలలో అధికారులతో కలిసి పర్యటిస్తూ డివిజన్ లోని 80% శాతం పనులను పూర్తి చేశారని అభినందించారు, కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు వెచ్చించి అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేస్తూ ఎన్నికలలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని ముఖ్యంగా బండారి లక్ష్మారెడ్డి నిధుల సేకరణలో ప్రత్యేక చొరవ తీసుకుంటున్నాందుకు వారికి ప్రత్యేకంగా అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో డి ఈ వెన్నెల %దీంఅశ్రీ%,ఏ ఈ రాధిక టిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు కాలనీలోని సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు,